సాక్షి 24|7

సంగారెడ్డి

సోమవారం 28-8-2017

దివ్యాంగులపై వివక్ష వద్దు

- ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

16 లో

వచ్చారు.. వెళ్లారు

- ఓడీఎఫ్‌ను సందర్శించిన రక్షణమంత్రి అరుణ్‌జైట్లీ
- మీడియాను అనుమతించని అధికారులు
- ప్రొటోకాల్ పాటించలేదని స్థానిక సర్పంచ్ నిరసన
- సమస్యలపై ఏఐడీఈఎఫ్, భూ నిర్వాసితుల ఆందోళన



మెయిన్ సర్కిల్ వద్ద నిరసనకు దిగిన భూ నిర్వాసితులు

సంగారెడ్డి రూరల్: కంది మండల పరిధిలోని ఎద్దుమైలారం (ఓడీఎఫ్) ఆయుధ కర్మాగారాన్ని ఆదివారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ సందర్శించారు. ఉదయం 10.30 గంటల సమయంలో హెలిక్యాప్టర్ ద్వారా ఓడీఎఫ్‌కు చేరుకొని కర్మాగారంలో తయారవుతున్న యుద్ధ ట్యాంకులను పరిశీలించినట్లు తెలిసింది. మంత్రి ఓడీఎఫ్‌లో అరగంట పాటు ఉండి తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. కాగా, రక్షణ మంత్రి పర్యటన సందర్భంగా సమాచార సేకరణకు వెళ్లిన మీడియాను ఓడీఎఫ్ అధికారులు అనుమతించలేదు. మరోవైపు ప్రొటోకాల్ ప్రకారం తనను ఓడీఎఫ్‌లోకి అనుమతించాలంటూ ఎద్దుమైలారం సర్పంచ్ దశరథ్ మెయిన్‌గేట్

- మిగతా 2లో

ఏక దంతాయ.. బహురూపాయ



సంగారెడ్డిలో..

వాడవాడలా విభిన్న రూపాల్లో కొలువైన గణనాథుడు భక్తుల నుంచి ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన పార్వతీతనయుడి ప్రతిమలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

మరిన్ని చిత్రాలు 8-9లో

నారాయణఖేడ్ గ్రామ పంచాయతీ భవనం



2 లో

- శాస్త్రీయత లోపించిన పంచాయతీ క్లస్టర్లు
- ఒక్కోదాని పరిధిలో రెండేసి గ్రామాలకు చోటు
- క్లస్టర్ కేంద్రాలకే పరిమితమవుతున్న కార్యదర్శులు
- పనులు జరగక గ్రామీణుల ఇబ్బందులు
- 'పునర్విభజన'పై ప్రభుత్వం కసరత్తు
- కొత్త పంచాయతీల ఏర్పాటు తర్వాతే కొలిక్కి?

క్లస్టర్.. కష్టాల్!

రాయికోడ్ మండలం మామిడిపల్లి పంచాయతీ క్లస్టర్ పరిధిలో ఇందూరు, మొరడ్గ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొరడ్గ మధిర గ్రామం దౌల్తాబాద్ నుంచి క్లస్టర్ కేంద్రం మామిడిపల్లికి వెళ్లాలంటే 35 కిలోమీటర్ల మేర ప్రయాణించాలి. సింగూరు జలాశయం చుట్టూ తిరిగి వెళ్లాల్సి ఉండడంతో దౌల్తాబాద్‌వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ క్లస్టర్ల ఏర్పాటులో శాస్త్రీయత లేకపోవడంతో జిల్లాలో చాలాచోట్ల ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. పంచాయతీ కార్యదర్శులు క్లస్టర్ కేంద్రాలకు పరిమితం కావడంతో.. ఇతర పంచాయతీల్లో రోజుల తరబడి పనులు ముందుకు సాగడం లేదు.

-సాక్షి, సంగారెడ్డి

475	గ్రామ పంచాయతీలు
600	రెవెన్యూ గ్రామాలు
318	జనావాసాలు
233	పంచాయతీ క్లస్టర్లు
209	పంచాయతీ కార్యదర్శులు

జోరు పెంచిన జేఏసీ



జిల్లా పర్యటనలో జేఏసీ చైర్మన్ కోదండరాం (ఫైల్)

- ప్రజాసమస్యలపై నిరసన గళం
- జిల్లాపై కోదండరాం ప్రత్యేక దృష్టి
- అమరుల స్ఫూర్తియాత్ర ఇక్కడి నుంచే..
- ఢిల్లీలోనూ గళం విప్పిన జిల్లా నాయకులు
- నేడు మెడికల్ కాలేజీ కోసం పాదయాత్ర

సంగారెడ్డి అర్బన్: జేఏసీ గేరు మార్చింది. జిల్లాలో జోరు పెంచింది. ఒక వైపు ప్రజాసమస్యలపై నిరసన గళం వినిపిస్తూనే మరోవైపు.. అమరుల స్ఫూర్తియాత్రలు తదితర కార్యక్రమాలతో ఉద్యమపంథా కొనసాగిస్తోంది. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పనిచేసిన ఉద్యమకారులు జేఏసీలో యథావిధిగా కొనసాగుతున్నారు. ఏడాది కాలంగా జేఏసీ చైర్మన్ కోదండరాం సంగారెడ్డిపై జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. జూన్ 21న అమరవీరుల స్ఫూర్తి యాత్రను ఇక్కడి నుంచే ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇక స్థానికంగా మెడికల్ కాలేజీ సాధన కోసం వివిధ

- మిగతా 2లో

నేడు జిల్లాకు మంత్రులు

కడియం, పోచారం రాక





సాక్షి, సంగారెడ్డి: ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, వ్యవసాయ శాఖమంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం జిల్లాలో పర్యటించను న్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి బయలుదేరి సంగారెడ్డి ఐబీ అతిథి గృహానికి చేరుకుంటారు. సంగారెడ్డి మండలం కులబ్‌గూర్‌లో నిర్మించిన

- మిగతా 2లో

జోరు పెంచిన జేఏసీ

▸మొదటిపేజీ తరువాయి

రూపాల్లో నిరసన తెలిపిన జేఏసీ నాయకులు సోమవారం పాదయాత్ర చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఇదిలా ఉండగా జేఏసీ చైర్మన్ కోదండ రాం తరచూ చేస్తున్న జిల్లా పర్యటనలపై సర్వాత్రా చర్చ కొనసాగు తోంది. ఏడాది నుంచి దాదాపు 15 సార్లు ఆయన జిల్లాకు వచ్చారు. రైతుల సమస్యలపై మాట్లాడారు. హైటెన్షన్ విద్యుత్ వైర్ల బాధితులకు అండగా నిలిచారు. హైదరాబాద్‌లో ధర్నాచౌక్‌ను ఎత్తివేయడాన్ని నిరసి స్తూ సంగారెడ్డి వేదికగా సమావేశాలు నిర్వహించారు. ఈనెల 21, 22, 23 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ప్రము ఖులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఉద్యమ నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా, డివిజన్ నాయకులు వాహనాల్లో తరలివెళ్లి ఢిల్లీలో ఆయన వెంట తమ గళం వినిపించారు. మౌన దీక్షలతోపాటు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

కోదండరాం ఇచ్చిన స్ఫూర్తితో జిల్లా, డివిజన్ జేఏసీ నాయకులు తమ దైన శైలిలో కార్యాక్రమాలు చేపడుతూ మేమున్నామంటూ ప్రజలకు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా సంగారెడ్డిలో మెడి కల్ కాలేజీ సాధన కోసం చేపడుతున్న ధర్నాలు, పాదయాత్రలకు శ్రీకారం చుట్టారు. రాజకీయ పార్టీగా ఆవిర్భవించకున్నా ప్రధాన పార్టీల్లో ఇప్పటినుంచే జేఏసీ గుబులు రేపుతోంది. జేఏసీ నేతలు వచ్చే ఎన్నికల్లో ఎవరి ఓట్లు చీల్చుతారు, ఎవరికి మద్దతు ప్రకటిస్తారో అనే చర్చ మొదలైంది.

నేడు జేఏసీ పాదయాత్ర ..

మెడికల్ కాలేజీ సాధన కోసం సోమవారం ఉదయం 11 గంటలకు అఖిలపక్షం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు జేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐబీ అతిథి గృహం నుంచి పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు.

'వసతి గృహాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం'

కొండాపూర్(సంగారెడ్డి): అంబేడ్కర్ చూపిన స్ఫూర్తితో ఏర్పాటైన వసతి గృహాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దాపురం దుర్గయ్య అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం వసతి గృహాల సమస్య లను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు. సంగారెడ్డిలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో సమస్యలు తిష్ట వేసినా వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతోందన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

ఉద్యోగ, ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన నూతన పెన్షన్ విధా నాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య డిమాండ్ చేశారు. సీపీ ఎస్‌తో ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోంద న్నారు. సమావేశంలో సహాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి చవాన్‌ను భాన్‌సింగ్, ఉపాధ్యక్షులు మొగులయ్య, సురేష్‌బాబు, వసంత్‌కుమార్, లక్ష్మణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నీరు నిలిచి పత్తి పంటకు నష్టం



పత్తి చేనులో నిలిచిన వర్షం నీరు

కంగ్టి(నారాయణఖేడ్): పత్తి చేలల్లో నీరు నిలిచి పాడవుతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో పెసర, మినుము పంటలు పాడవుతుండగా.. పత్తి చేలల్లో నీరు నిలుస్తోంది. మండలంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. దాదాపు 12,800 ఎకరాలు వేసినట్లు వ్యవసాయ గణాంకాలు చెబుతున్నాయి. ఆదివారం మండలంలో 19.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. చెరువులు పూర్తిస్థాయిలో నిండేందుకు చేరువలో ఉన్నాయి.

క్లస్టర్.. కష్టాల్!

సాక్షి, సంగారెడ్డి:

గ్రామ పంచాయతీలను క్లస్టర్లుగా విభజిస్తూ 2015–16లో నూతన వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఒక్కో పంచాయతీ క్లస్టర్ పరిధిలో స్థానిక పరిస్థితుల ఆధారంగా సగటున మూడు నుంచి ఐదేసి గ్రామ పంచాయతీలను చేర్చారు. పంచాయతీ క్లస్టర్ పరిధిలో పాలన బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులకు అప్ప గించారు. పంచాయతీల సంఖ్యకు సరిపడా గ్రామ కార్యదర్శులు లేకపోవడంతో ప్రభుత్వం పంచాయతీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తోందని అప్పట్లో విమర్శలు కూడా వచ్చాయి. జిల్లా పరిధిలో 475 గ్రామ పంచాయతీలు, 600 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. వీటికి తోడు అద నంగా మరో 318 జనవాసాలు ఉన్నాయి. రెవెన్యూ గ్రామాలను ప్రాతిపదికగా తీసుకుని గతంలో పంచాయతీ క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ఒక్కో క్లస్టర్‌ను ఒక్కో పంచాయతీ కార్యదర్శికి కేటాయించగా.. పంచాయతీ కార్యదర్శులు చాలా చోట్ల సమయానికి అందుబాటులో ఉండడం లేదు. క్లస్టర్ల ఏర్పాటులో శాస్త్రీ యత లోపించడంతో గ్రామాల్లో ఇబ్బందులు ఎదురవు తున్నాయి. పంచాయతీ నిధుల ఖర్చు, పన్నుల వసూలు, ప్రభుత్వ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో కార్యదర్శులే కీలకంగా వ్యవహ రిస్తున్నారు. అధిక జనాభా, ఎక్కువ పంచాయతీలు ఉన్న క్లస్టర్లలో కార్యదర్శులపై పనిభారం కూడా ఎక్కు వగా ఉంటోంది. త్వరలో తండాలను కూడా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లెక్కన ప్రస్తుతమున్న 475 పంచాయ తీలకు తోడు మరో 94 గిరిజన తండాలకు గ్రామ పంచాయతీ హోదా దక్కుతుంది. ఇదే జరిగితే కార్యద ర్శులపై పనిభారం పెరగడంతో పాటు, గ్రామీణుల ఇక్కట్లు రెట్టింపయ్యేలా ఉన్నాయి.

పునర్విభజనపై కసరత్తు

పంచాయతీ క్లస్టర్లను పునర్విభజన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. క్లస్టర్ల ఏర్పాటులో పాటించాల్సిన మార్గదర్శకాలపై ఇటీవల పంచాయ తీరాజ్ కమిషనర్ నిర్వహించిన సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారులు హాజరయ్యారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో రెండు గ్రామాలకు మించకుండా చూడాలని డీపీఓ వెంకటేశ్వర్లు ప్రతిపాదించారు. ఎనిమిది వేలకు పైగా జనాభా ఉండే పంచాయతీలో ఇతర పంచాయ తీలను కలపకుండా.. కేవలం ఒకే క్లస్టర్ ఏర్పాటు చేయా లని సూచించారు. ప్రస్తుతం 233 పంచాయతీ క్లస్టర్లు ఉండగా, 209 మంది పంచాయతీ కార్యదర్శులు పనిచే స్తున్నారు. కొన్ని చోట్ల రెండేసి క్లస్టర్లకు ఒకే కార్యదర్శి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. తండాలకు పంచాయతీ హోదా, కొత్త పంచాయతీల ఏర్పాటు కొలిక్కి వచ్చిన తర్వాతే క్లస్టర్ల పునర్విభజన చేయాలనే డిమాండ్ వినిపి స్తోంది. క్లస్టర్ల పునర్విభజనపై సూచనలు, సలహాలు కోరారని.. అయితే కొత్త పంచాయతీల ఏర్పాటుపై తమకు ఎలాంటి ఆదేశాలు అందలేదని డీపీఓ వెంకటే శ్వర్లు 'సాక్షి'కి వెల్లడించారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అశోక్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్‌కుమార్

కొండాపూర్(సంగారెడ్డి): ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్య దర్శి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డి లోని టీపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు జనా ర్ధన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమా నికి హాజరైన అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపా ధ్యాయులతో 30 సంవత్సరాలుగా సేవలు చేయించుకొని వృద్ధాప్యంలో పెన్షన్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను రూపొందించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్న తులను చేపట్టాలని కోరారు. గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను 30 శాతం డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ఆలోచనను ప్రభుత్వం విర మించుకోవాలన్నారు. పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలన్నారు. పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక కంప్యూటర్ పోస్టును మంజూరు చేయాలని ఏక గ్రీవంగా తీర్మానం చేశారు. సెప్టెంబర్ 1న కలెక్టరేట్ల ఎదుట నిర్వహించే ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావే శంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవయ్య, కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, నాజర్‌పటేల్, సోమశేకర్, సునీత, విజయభాస్కర్, జీవన్‌రావు, శర్మ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు మంత్రులు కడియం, పోచారం రాక

▸మొదటిపేజీ తరువాయి

పశువుల మార్కెట్‌ను ప్రారంభిస్తారు. ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ భవనాన్ని ప్రారంభించి, హైదరాబాద్‌కు తిరిగి వెళ్తారు. వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన సొంత అసెంబ్లీ నియోజకవర్గం బాన్సువాడ నుంచి రోడ్డు మార్గంలో కందికి చేరు కుంటారు.

మామిడిపల్లి వ్యవసాయ పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కాలేజీ ఆవరణలో నిర్మిం చిన బాలురు, బాలికల వసతి గృహాన్ని ప్రారంభిస్తారు. అనంతరం న్యాల్‌కల్ మండలం బసంత్‌పూర్‌కు చేరుకుని వ్యవ సాయ పాలిటెక్నిక్ కాలేజీలో బాలురు, బాలికల వసతిగృహాలను ప్రారం భిస్తారు. తిరిగి జోగిపేటకు చేరుకుని వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీని ప్రారంభిస్తారు.

వచ్చారు.. వెళ్లారు

▸మొదటిపేజీ తరువాయి

సమీపంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సమస్యలపై మంత్రికి వినతిప త్రం ఇచ్చేందుకు వచ్చిన తమను అధికా రులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉంద న్నారు. ప్రొటోకాల్ పాటించని అధికారు లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఏఐడీఈఎఫ్ నిరసన ..

దేశ రక్షణకు సంబంధించిన ఓడీఎఫ్‌ను ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ ఆలిండి యా ఓడీఎఫ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆ ధ్వర్యంలో మెయిన్ సర్కిల్ వద్ద కార్మి కులు నిరసనకు దిగారు. ఈ సందర్భం గా యూనియన్ అధ్యక్షుడు అర్జున్ మా ట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్‌కు వర్క్ ఆర్డర్‌ను ఇవ్వకుండా ప్రైవేటీక రించేందుకు కుట్ర పన్నుతోందని ఆరో పించారు. ఇక్కడి ఓడీఎఫ్‌లో స్థానికు లతో ఉద్యోగాలను భర్తీ చేయకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఉద్యో గులను తీసుకువస్తున్నారన్నారు. 2004 తర్వాత భర్తీ అయిన వారికి రెగ్యులర్ పెన్షన్ రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశా రు. ఓడీఎఫ్‌లో అప్రెంటీస్ చేసిన స్థానికు లందరికీ ఉద్యోగాలు కల్పిం చాలని, ఉద్యోగులకు హెచ్ఆర్ఏను 30శాతం అందజేయాలని డిమాండ్ చేశారు. సమ స్యలపై కేంద్రమంత్రిని కలవనీయకుం డా అధికారులు అడ్డుకోవడం సిగ్గు చేట న్నారు. నిరసనలో యూనియన్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్లేశ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి..



మెయిన్ సర్కిల్ వద్ద నిరసన తెలుపుతున్న ఏఐడీఈఎఫ్ నాయకులు

ఓడీఎఫ్ నిర్మాణంలో భూములు కోల్పో యిన నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని ఇంద్రకరణ్, క్యాసారం, ఎద్దు మైలారం, సింగపురానికి చెందిన నిర్వాసి తులు డిమాండ్ చేశారు. రక్షణ మంత్రి అరుణ్‌జైట్లీని కలిసేందుకు అవకాశం ఇవ్వకపోవడంతో మెయిన్ సర్కిల్ వద్ద నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1982లో భూమిని సేకరించిన ప్రభుత్వం 672 మందిని నిర్వాసితులుగా గుర్తించి, వారందరికీ ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కేవలం 511 మందికే ఉద్యోగాలిచ్చి 161 మందికి ఇప్పటి వరకు ఉపాధి కల్పించలేదని ఆరోపించా రు. న్యాయం కోసం ట్రిబ్యునల్ కోర్టుకు వెళ్తగా భూ నిర్వాసితులందరికీ ఉద్యోగా లివ్వాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ యాజమాన్యం అమలు చేయడంలేదని విమర్శించారు. భూ నిర్వాసితులందరికీ ఉద్యోగావకాశాలు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

దారి దోపిడీ ముఠా అరెస్టు



నిందితుల ఫొటోలు

రాయపోలు(దుబ్బాక): దారి దోపిడీలకి పాల్పడుతున్న ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై నర్సింలు తెలిపారు. మండలంలోని రాయపోలుకు చెందని నలుగురు యువకులు కొడకండ్ల శ్రీకాంత్, కాశమైన నందకుమార్, బాకి నరేష్, చేవెళ్ల మల్లికార్జున్, గజ్వేల్ మండలం జాలిగామకు చెందిన బండి శ్రీకాంత్, వర్గల్ మండలం వేలూరుకు చెందిన పంజాల కల్యాణ్ కొంత కాలంగా దారి కాచి దోపిడీకి పాల్పడుతున్నారని చెప్పారు. ఈ నెల 23వ తేదీన రాయపోలు మండలం లింగారెడ్డిపల్లి స్టేజీ వద్ద రాత్రి 11 గంటల తర్వాత మాటువేసి రాయపోలుకు చెందిన జోడు రమేశ్ వద్ద డబ్బులు లాక్కెళ్లారని తెలిపారు. తర్వాత తిమ్మక్కపల్లికి చెందిన మాదాసు నర్సాగౌడ్‌ను ఆపి అతని వద్ద నగదు లాక్కొని అతన్ని తీవ్రంగా కొట్టారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా.. చిన్నమాసాన్‌పల్లి స్టేజీ వద్ద తారసపడ్డ నిందితులు అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా.. తాము దారి దోపిడీలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారని చెప్పారు. ఈ నెల 23న రాత్రి 10 గంటల ప్రాంతంలో గజ్వేల్ మండలం పిడిచెడ్ వద్ద మాటువేసి అనాజీపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద సొమ్ము దోచుకున్నట్లు నిందితులు అంగీకరించారని తెలిపారు. ఈ విషయంపై గజ్వేల్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు తెలిపారు. గజ్వేల్, కుకునూరుపల్లి తదితర ప్రాంతాల్లో జరిగిన దొంగతనాల సంఘటనలో వారు పాలుపంచుకున్నట్లు వెల్లడైందన్నారు. శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో నిందితులను రిమాండుకు తరలించినట్లు వివరించారు. వారి నుంచి రూ.3,800 నగదు, 7 సెల్‌ఫోన్లు, ఓ పల్సర్ వాహనం, మరో ఆక్టివా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి

చిన్నశంకరంపేట(మెదక్):



బాలయ్య(ఫైల్)

గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మిర్జాపల్లిలోని సంగాని బాలయ్య (30) గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీహాల్ నిర్మాణంలో పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం హఠాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే అతన్ని నార్సింగిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య రోజతో పాటు ఇద్దరు చిన్నారులున్నారు. బాలయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆదివారం గ్రామంలో బాలయ్య అంత్యక్రియలు నిర్వహించారు.

ట్రాక్టర్ బోల్తా

డ్రైవర్‌కు గాయాలు

చిన్నకోడూరు(సిద్దిపేట):

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బావిలో పడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని మల్యాలలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన ఓ రైతు పాడుబడ్డ బావిని పూడ్చటానికి డ్రైవర్ అయిత శ్రీనివాస్(35) ట్రాక్టర్‌తో మట్టి పోస్తున్నాడు. ఈ క్రమంలో బావి వద్ద రివర్స్ చేసే క్రమంలో ట్రాక్టర్ బావిలో పడిపోయింది. దీంతో డ్రైవర్ శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని స్థానికులు సిద్దిపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఏడుగురు జూదరుల అరెస్టు



జూదరులను అరెస్టు చూపుతున్న పోలీసులు

నిజాంపేట్(మెదక్): నిజాంపేట్ మండలం రాంపూర్ శివారులో ఆదివారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఎస్ఐ ఆంజనేయులు కథనం ప్రకారం... రాంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. వెంటనే పోలీసులు పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. జూదం ఆడుతున్న కేశాల సిద్ధిరాములు, పోన్నబోయిన అంజయ్య, పోన్నమోయిన నారాయణ, బోప్పారం రాజేశ్వరరావు, కుమ్మరి లింగం, జంగం రాము గౌడ్‌ను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.7,530 నగదు, మూడు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదుపుతప్పిన కారు బోల్తా



బోల్తా కొట్టిన కారు

సిద్దిపేటఅర్బన్: అదుపుతప్పి కారు బోల్తా పడటంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలైన సంఘటన పట్టణంలోని వేములవాడ కమాన్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... పట్టణంలోని దోబీగల్లీకి చెందిన రాజేశ్ కారులో సిరిసిల్లా వైపు నుంచి సిద్దిపేట పట్టణానికి వస్తున్నాడు. ఈ క్రమంలో వేములవాడ కమాన్ సమీపంలోకి రాగానే కుక్క అడ్డం రావడంతో దాన్ని తప్పించే క్రమంలో కారు బోల్తా పడింది. దీంతో డ్రైవర్ రాజేశ్ స్వల్పంగా గాయపడ్డాడు. అతన్ని ప్రాథమిక చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

యువకుడి అదృశ్యం



సుమన్ (ఫైల్)

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డి పట్టణంలో యువకుడు అదృశ్యమైన సంఘటన ఈ నెల 19న చోటు చేసుకుంది. సంగారెడ్డి టౌన్ సీఐ రామకృష్ణారెడ్డి కథనం ప్రకారం... మెడ్చల్ జిల్లా దుండిగల్ మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన గుండా సుమన్(34) రెండు సంవత్సరాలుగా సంగారెడ్డి పట్టణంలోని రైతుబజార్ పక్కన ఓ ఇంటిని అద్దెకు తీసుకుని... అందులో ఆర్‌కె ధమాక సెల్ పేరుతో బట్టల వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 19న సుమన్ అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి సాయంత్రం ఇంటికి వస్తానని తెలిపాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో సుమన్ ఫోన్‌కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. షాపులో పని చేస్తున్న నిజాంకు ఫోన్ చేశారు. సుమన్ సాయంత్రమే వెళ్లాడని అతడు తెలిపారు. బంధువులు, చుట్టుపక్కల వారి వద్ద వెతికినా సుమన్ ఆచూకీ లభించలేదు. ఆదివారం సుమన్ తమ్ముడు గుండా నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు. యువకుడి ఆచూకీ తెలిసిన వారు ఫోన్ 94909 17010, 08455–276333లో సంప్రదించాలన్నారు.

చదువుకు తగిన ఉద్యోగం రాలేదని..

అనారోగ్యంతో యువకుడి మృతి



మృతిచెందిన రామకృష్ణ



రోదిస్తున్న కుటుంబీకులు

నారాయణఖేడ్: చదువుకు తగిన ఉద్యోగం రాలేదని ఓ యువకుడు మనస్థాపానికి గురయ్యాడు. తిండి మానేసి అనారోగ్యం పాలై మరణించిన సంఘటన నారాయణఖేడ్ పట్టణంలో చోటు చేసుకుంది. కుటుంబీకుల కథనం ప్రకారం... నారాయణఖేడ్ పట్టణంలోని శాస్త్రినగర్‌కు చెందిన సున్నం అంజమ్మ, లక్ష్మయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. ఏడేళ్ల క్రితం లక్ష్మయ్య మరణించాడు. అంజమ్మ కూలీనాలి చేయడంతో పాటు హోటల్ నడుపుతూ పిల్లలను పోషిస్తోంది. ఇద్దరు కూతుళ్లకు వివాహాలు చేసింది. పెద్ద కుమారుడు రామకృష్ణ (30), చిన్న కుమార్తె భాగ్యలక్ష్మి 2014లో బీఎస్సీ, బీఈడీ పూర్తి చేశారు. డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారు. డీఎస్సీ వాయిదా పడుతుండటంతో రామకృష్ణ నిరుత్సాహానికి గురయ్యేవాడు. ఇటీవల డీఎస్సీ ప్రకటన రావడం... వాయిదా పడటంతో రామకృష్ణ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. నెల రోజులుగా భోజనం చేయకపోవడంతో అనారోగ్యం పాలయ్యాడు. రెండు రోజుల క్రితం అస్వస్థతకు గురవడంతో సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించాడు. కుటుంబీకులం ఎంత ధైర్యం చెప్పినా ఫలితం లేకుండా పోయింది. పేదరికం, చదివిన చదువుకు తగిన ఉద్యోగం రాకపోవడం, డీఎస్సీ దోబూచులాడటంతోనే రామకృష్ణ మరణించాడని స్థానికులు వాపోయారు.

తుక్కాపూర్ సొరంగంలో ప్రమాదం

- ఒకరి మృతి
- ఇద్దరికి గాయాలు

తొగుట(దుబ్బాక): తుక్కాపూర్ సొరంగంలో బ్లాస్టింగ్ చేస్తుండగా పైనుంచి రాళ్లు కూలి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తొగుట ఎస్ఐ రంగ కృష్ణ కథనం ప్రకారం... కేరళ రాష్ట్రానికి చెందిన వెంటి కుంజిమెన్ (50) కొంత కాలంగా మల్లన్నసాగర్ సొరంగం తవ్వకాల్లో డ్రిల్లర్‌గా పని చేస్తున్నాడు. రోజుమాదరిగా శనివారం మధ్యాహ్నం సొరంగంలో డ్రిల్లింగ్ చేస్తుండగా పైనుంచి పెద్ద బండరాళ్లు అతనిపై పడ్డాయి. దీంతో వెంటి కుంజిమెన్ మృతి చెందాడు. అతని సహాయకులు అనిల్ కుమార్, శివుడు(కేరళ వాసులు)కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం తరలించారు. ప్రాజెక్టు సహాయ మేనేజర్ వేముల పవన్ కుమార్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేటకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

కడుపునొప్పి బాధతో వివాహిత ఆత్మహత్య

జగదేవ్‌పూర్(గజ్వేల్): కడుపు నొప్పి బాధను భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ వీరన్న కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన భానుకు గత ఏడాది బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ గ్రామానికి చెందిన అనిత(22)తో వివాహం జరిగింది. భాను తన భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అనిత కొన్ని నెలల నుంచి కడుపు నొప్పితో బాధపడుతోంది. ఆదివారం ఉదయం భరించలేని కడుపు నొప్పి రావడంతో అనిత పురుగుల మందు తాగి కింద పడిపోయింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను గజ్వేల్ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో అలిరాజ్‌పేట గ్రామ సమీపంలోకి రాగానే మృతి చెందింది. అనిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరన్న కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

- నిరాశ్రయులైన కుటుంబం
- ఆదుకోవాలని వేడుకోలు



కూలిన ఇల్లు వద్ద రాములు తదితరులు

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో శుక్రవారం, శనివారం కురిసన వర్షం దాటికి ఇల్లు కూలింది. స్థానికుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన గైని రాములు ఇల్లు శుక్రవారం, శనివారం కురిసిన వర్షానికి కూలిపోయింది. దీంతో ఆ కుటుంబం బంధువుల దగ్గర తలదాచుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంట్లోని రెండు క్వింటాళ్ల బియ్యం, 4 క్వింటాళ్ల వరిధాన్యం, పప్పుధాన్యాలు నీళ్లలో తడిసిపోయినట్లు రాములు భార్య ఇందమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రూ.35 వేల ఆస్తి నష్టం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని రాములు కోరారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశ్యాన భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం

29.0°/20.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



కొమురవెల్లి ఆలయ సమాచారం

మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖమండపం నుంచి అర్ధమండపం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. మరికొంతమంది భక్తులు ప్రత్యేక దర్శనంలో మల్లన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలు కొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వారబంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవదర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్యకల్యాణం,
రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో సోమవారం గదుల సమాచారం:

రూ.300 గదులు 72 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 28 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710-226201
ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి
పోచయ్య ఫోన్: 95537 83488





Padi-Panta

సేంద్రియ వ్యవసాయమేదీ?

- కనిపించని సేంద్రియ ఎరువులు
- అవగాహన కల్పించని అధికారులు
- తగ్గని రసాయన ఎరువుల వాడకం
- రసాయన ఎరువులు ప్రమాదం అంటున్న వైద్యులు

కోహెడరూరల్(హుస్నాబాద్): రైతన్నలను అప్పుల ఉబిలోకి లాగుతున్న వాటిలో రసాయన ఎరువులు ప్రధానమైనవి. ఈ పరిస్థితిని గమనించిన ప్రభుత్వాలు.. వ్యవసాయ పరిశోధకులు సేంద్రియ ఎరువులు వేసిన సాగుతో మేలు జరుగుతుందని చెబుతున్నారు. రైతుల్లో కొంత మేర మార్పు కనబడుతున్నా ఆశించిన స్థాయిలో రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు రైతన్నలు మొగ్గు చూపడం లేదు. సేంద్రియ వ్యవసాయంపై అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడంతో వీటిపై రైతులు దష్టిసారించడం లేదు. ప్రస్తుతం మందు లేని పంట లేదు.. అహార ధాన్యాల నుంచి కూరగాయల వరకు అన్నీ రసాయన మందులతో పండించినవే. రసాయన ఎరవుల వాడకంతో అనతికాలంలోనే లేనిపోని రోగాలు వస్తున్నాయి. దీన్ని దష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో సరైన ప్రచారం లేకపోవడంతో మండలంలోని రైతులు ఈ విధానం తెలియదంటున్నారు.కోహెడ మండలంలో అన్ని గ్రామాల్లో రసాయన ఎరువులతో సాగు చేసే వారి సంఖ్యే ఎక్కువగా ఉంటుంది. రసాయన ఎరువులతో ఏటా పెట్టుబడులు పెరిగి.. ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం లేదు. ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు సేంద్రియ ఎరువుల వినియోగం ఒక్కటే మార్గం.. అలాంటి వ్యవసాయం ఊసే కరువైంది. సేంద్రియ ఎరువుల తయారీ విధానం, వినియోగంవల్ల కలిగే ప్రయెజనాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో మండల వ్యవసాయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. రసాయన ఎరువుల వాడకంతో భూసారం తగ్గుతోంది. సరైన దిగుబడులు రావడం లేదు. మరోవైపు సేంద్రియ ఎరువులు వేస్తే చీడపీడల బెడద తప్పడంతోపాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చు. వ్యవసాయంలో సరైన సలహాలు, సూచనలు ఇస్తున్నామని అధికారులు చెబుతున్నా.. ఆచరణలో అందుకు భిన్నంగా ఉంది. దీంతో రైతులు పంటకు సోకిన రోగాలను ఏ దశలో ఏ మందులు వాడాలో తెలియక.. వ్యాపారులు ఇచ్చే చౌకబారు, నాణ్యత లేని ఎరువులు, నకిలీ మందులు వాడుతూ నష్టపోతున్నారు. సేంద్రియ ఎరువులు కూరగాయల సాగు, ఆరుతడి పంటలకు ఎంతో ఉపయోగపడుతాయి. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి సైతం మంచివని డాక్టర్లు సూచిస్తున్నారు.



పత్తి పంటకు రసాయన మందు పిచికారీ చేస్తున్న రైతు



తయారీ విధానం..

సేంద్రియ ఎరువుల తయారీ విధానం ప్రకతి సిద్ధంగా ఉంటుంది. ఆకులు, అలములు, చెత్త, చెదారంతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చు. ముందుగా తమకు అవసరమున్న కుండీలు ఏర్పాటు చేసుకుని ముడిసరుకును సేకరించి కొంతవరకు నీటిలో వేసి దాదాపు 45 రోజులు నిల్వ ఉంచితే సేంద్రియ ఎరువు తయారవుతుంది.

తెల్వకనే మందులు వాడుతున్నం..

సార్లు సేంద్రియ ఎరువులు ఎట్ల తయారు చేసుడో సెప్పలే. వాటితోని ఎట్లంటి ఉపయోగాలు ఉంటాయో కూడా నాకు తెల్వదు. తెల్వకనే రసాయన మందులు (మసాలాలు) వాడుతున్న. మా ఊర్లో వ్యవసాయ సార్లు చైతన్యయాత్ర, రైతుసదస్సుల పేరుతో ఎదో మొక్కుబడిగా వచ్చి ఎల్లిపోయిండ్రు.

– బీనవేణి కనుకవ్వ, రాంచంద్రాపూర్

అవగాహన కల్పించాలి..

సేద్రియ ఎరువులు వివిధ గ్రామాల రైతులకు వివరిస్తే రసాయన ఎరువుల జోలికి వెళ్లకుండా సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపుతారు. ఆ దిశగా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. అప్పుడే రైతు రసాయన ఎరువుల జోలికి వెళ్లకుండా ఉంటుంది.

– రాజయ్య, రైతు, శ్రీరాములపల్లి



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	125	145

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

సాక్షి
సంగారెడ్డి
సోమవారం | ఆగస్టు | 28 | 2017



హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021

అలంకారప్రాయంగా..

- నిరుపయోగంగా షాదీఖానా
- దశాబ్ద కాలంగా ప్రారంభానికి నోచుకోని భవనం
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

హత్నూర(సంగారెడ్డి):మండల కేంద్రంలోని షాదీఖానా భవనం నిరుపయోగంగా ఉంది.అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో రవాణ శాఖ మంత్రి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు దశాబ్దం క్రితం భవన నిర్మాణం కోసం రూ.7.50 లక్షలు మంజూరు చేశారు. కాంట్రాక్టర్ శరవేగంగా భవనాన్ని నిర్మించి వదిలేశారు.భవనం ప్రారంభానికి నోచుకోకుండానే శిథిలావస్థకు చేరిపోయింది. దీంతో సుమారు పన్నేండేళ్లకు పైగా భవనం నిరుపయోగంగానే ఉండిపోయింది. స్థానిక మైనార్టీలకు ఈ భవనం ఏ ఒక్క రోజు కూడా ఉపయోగపడలేదు. ఎంతోఆర్భాటంగా అధికారులు, అప్పటి గ్రంథాలయ సంస్థ చైర్మన్, ప్రస్తుత నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శరవేగంగా షాదీఖానా భవన నిర్మాణం పనులు పూర్తి చేయించారు. రాజకీయ నాయకుల మనస్పర్థల వల్ల భవన ప్రారంభోత్సవానికి గ్రహణం పట్టింది. ఈద్గా సమీపంలో ఈ భవనం నిర్మించడంతోనే స్థానిక మైనార్టీలు కూడా ఆసక్తి చూపకపోవడంతో భవనం కిటికిలు, తలుపులు అపహరణకు గురయ్యాయి. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేకమైన చొరవ తీసుకొని శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి పెద్ద ఎత్తున షాదీఖానాతో పాటు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయించాలని మైనార్టీలు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన షాదీఖానా భవనం

కొత్త భవనం నిర్మించాలి



శిథిలావస్థకు చేరిన షాదీఖానాను పూర్తిగా తొలగించి పెద్ద భవనాన్ని నూతనంగా నిర్మించాలి. ఈ విషయం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

– షారుల్లా, మసీద్ కమిటీ నాయకుడు

'గురుకులం' ఏర్పాటు చేయాలి



దశాబ్దం క్రితం నిర్మించిన షాదీఖానా తొలగించాలి. కొత్తగా గురుకుల పాఠశాలతో పాటు షాదీఖానా ఏర్పాటు చేయాలి.

– రఫిక్ హుసెన్స్, స్థానికుడు

సీఎం దృష్టికి తీసుకెళ్లాలి



ప్రస్తుత షాదీఖానా భవనం విషయం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలి. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చొరవ చూపితే కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉంది.

– వజీద్, మైనార్టీ నాయకుడు



సంగారెడ్డి పట్టణంలోని ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ఆ మార్గంలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. సమీపంలో పాఠశాల కూడా ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

న్యూస్ బాక్స్

పాత పెన్షన్ విధానమే మేలు

సంగారెడ్డి రూరల్ :ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 2004, సెప్టెంబర్ 1 నుంచి అమలు చేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని టీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, నర్సింలు డిమాండ్ చేశారు. కంది మండల శాఖ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగులందరికి నష్టం కలగనుందన్నారు. ప్రైవేట్ ఉద్యోగుల మాదిరిగా పీఎఫ్ పేరుతో మినహాయించిన నిధులను పెట్టుబడిగా పెట్టి వచ్చే వడ్డీని పెన్షన్‌గా ఇస్తామనడం శోచనీయమన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షనర్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు మద్దతుగా సీపీఎస్ విధానం రద్దు పర్చేవరకు వచ్చే నెల ఒకటి నుంచి టీజేఏసీ ఆదేశాల మేరకు టీఆర్‌టీయూ మండల శాఖ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. సమావేశంలో సంఘం కార్యవర్గ సభ్యులు మదన్‌మోహన్‌రావు, స్వర్ణలత, బలరాం, సుహాస్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

సంగారెడ్డి రూరల్:బీఎస్‌ఎన్‌ఎల్‌లో పని చేస్తున్న క్యాజువల్, కాంట్రాక్టు వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని బీఎస్‌ఎన్‌ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డి.నందకిశోర్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కెమిస్ట్‌భవన్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పని గంటల ప్రకారం కాకుండ అదనపు గంటలు పని చేయిస్తూ చట్టబద్ధమైన ఈపీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంలేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

తండాలను పంచాయతీలుగా మార్చాలి

కొండాపూర్(సంగారెడ్డి): టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన విధంగా ప్రతి తండాను గ్రామ పంచాయతీగా మార్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని మాచేపల్లి తండాల్లో ఆదివారం బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతీ గిరిజనుడికి అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.గతంలో తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత మాజీ ప్రధాని వాజ్‌పేయిదేనన్నారు. అసమర్థ టీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడి 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు శ్రమించాలన్నారు. బూత్‌కమిటీ అధ్యక్షుడు శివాజీ, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు నెహ్రూ, ప్రధాన కార్యదర్శి నరేష్‌లున్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

గణనాథులకు ప్రత్యేక పూజలు

హత్నూర(సంగారెడ్డి):మండలంలోని పలు గ్రామాల్లో భారీ గణనాథులను ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పల్పనూర్‌లో చిన్నారులు 12 ఫీట్ల వినాయకుడిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. దౌల్తాబాద్, హత్నూరలో కూడా ఆలయాలను తలపించేలా సెట్టింగ్‌లను ఏర్పాటు చేశారు.



జాక్టో ర్యాలీకి ఎస్టీయూ మద్దతు



మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబేర్ అలీ

కొండాపూర్(సంగారెడ్డి): అన్ని జిల్లాలో సోమవారం జరిగే ర్యాలీకి ఎస్టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్‌సాబేర్ అలీ తెలిపారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సోమవారం నిర్వహించే ర్యాలీలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీలో పాల్గొని సీపీఎస్‌ను రద్దు చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం సమర్పించనున్నట్లు చెప్పారు. పెన్షన్ భిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అని అన్నారు. సమావేశంలో ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, ఉపాధ్యాయ సంఘ నాయకులు రాంచెందర్, ప్రభాకర్‌రెడ్డి, యాదగిరి, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహా ర్యాలీ

ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న మహార్యాలీని జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు.

జాక్టో ర్యాలీకి పూర్తి మద్దతు

జాక్టో ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న మహార్యాలీకి టీటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

కేతకీ పాలకమండలి ఏర్పాటు ఎప్పుడో?

- ఆశల పల్లకిలో టీఆర్‌ఎస్ నాయకులు
- నోటిఫికేషన్ విడుదలై ఏడాదైనా పూర్తికాని పాలక మండలి
- కుంటుపడుతున్న ఆలయం అభివృద్ధి



కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయం



మాజీ చైర్మన్ల జాబితా

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల్లో కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయ విశిష్టతకు ప్రత్యేక స్థానం ఉంది. సంవత్సరానికి కేతకీ ఆలయం ఆదాయం దాదాపు రూ.3 కోట్లు వస్తుండటంతో ఇక్కడి చైర్మన్ పదవి ఎంపికకు ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈ ఆలయ ధర్మకర్తల నియామకం కోసం గత సంవత్సరం ఆగస్టు 18వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తు చేసుకున్న 50 మంది పూర్తి వివరాలు, వారి అలవాట్లు, ప్రవర్తన, కేసులు తదితర అంశాలను ఎండోమెంట్ అధికారులు, పోలీసులు దర్యాప్తు చేసి సంగారెడ్డిలోని అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం నుంచి హైదరాబాద్‌లోని దేవదాయ ధర్మదాయ శాఖ ప్రధాన కార్యాలయానికి పంపించారు.

14 మందితో పాలక మండలి

ధర్మకర్తల పాలక మండలిలో 14 మందిలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకుంటారు. గత ప్రభుత్వ హయాంలో 9 మందితో పాలక మండలిని ఏర్పాటు చేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం మరో ఐదు మందిని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 33 శాతం మహిళలను ధర్మకర్తలుగా నియామించాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. జనరల్, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పాలక మండలిలో చోటు లభించనుంది. పాటు కర్ణాటక, మహారాష్ట్రలో కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయం పేరుగాంచింది. అభివృద్ధిలో మాత్రం ఆలయం వెనుకబడింది. పాలక మండలి లేక పోవడంతో కార్యనిర్వహణాధికారి ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. లక్షలాది రూపాయలు పక్కదారి పడుతున్నా అధికారులకు, పాలకులకు తెలిసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. గదులు, పూజలు, లడ్డు, పులిహోరా, వాహనాల పార్కింగ్‌లకు ఎలాంటి రసీదులు లేకుండానే అడ్డగోలుగా అమ్ముకుంటున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఆలయం ఎదుట వంతెన నిర్మాణం, దుకాణాల సముదాయం, గ్రానైట్ ఫ్లోరింగ్, మహిళా భక్తులకు మూత్రశాలలు, మరుగు దొడ్ల నిర్మాణం, కొబ్బరికాయల టెండర్, వాహనాల పార్కింగ్ టెండర్, ఆన్‌లైన్ వ్యవస్థ లేక ఆలయ అభివృద్ధి కుంటుపడుతోంది.

➡ పూర్తికాని నామినేటడ్ పోస్టులను భర్తీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో నియోజవర్గంలోని టీఆర్‌ఎస్ నాయకులు ఆశల పల్లకీలో మునిగి తేలుతున్నారు. ధర్మకర్తల దర్యాప్తు పూర్తి చేశారు. రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ నుంచి ఆదేశాలు రావడమే తారువాయి కావడంతో కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. టీఆర్‌ఎస్ నాయకులు చైర్మన్, ధర్మకర్తల పదవులను దక్కించుకునేందుకు ఎవరికివారే మంత్రి హరీశ్‌రావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్సీ ఫరీదుదీన్ వద్దకు వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలిపేందుకు అవగాహన



కెమెరా గురించి వివరిస్తున్న సయ్యద్ అహ్మద్

సంగారెడ్డి టౌన్: ఫొటో, వీడియో గ్రాఫర్లకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియజేసేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండాపురం జగన్ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని బాలాజీ స్టూడియోలో జేవీసీ కంపెనీకి చెందిన కెమెరాల పని తీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జనార్ధన్, వసి అహ్మద్, సభ్యులు రాజే ష్, ప్రభాకర్, షానవాజ్, సద్గురు, రాజేందర్, రవి, శేఖర్, తయ్యాబ్, జేవీసీ కెమెరా కంపెనీ ప్రతినిధి సయ్యద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు పూర్తి మద్దతు

సంగారెడ్డి టౌన్: తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కిమ్ ఎంప్లాయిస్ అసోసియేషనర్, తెలంగాణ రాష్ట్ర పెన్షన్ స్కిమ్ అసోసియేషన్ సంఘాలు సంయుక్తంగా నిర్వహించ తలపెట్టిన సమ్మెకు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా శాఖ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కటుకం శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కిమ్ విధానం రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్‌ను రద్దు చేస్తూ ఓపీఎస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న నిర్వహించనున్న కార్యక్రమంలో తమ సంఘం పాలుపంచుకోనుందని చెప్పారు.

చెరువు శిఖం భూమి కబ్జా

పట్టించుకోని పాలకులు




శంభునికుంటలో మట్టి పోసిన ప్రాంతంలో నిలబెట్టిన జేసీబీలు

పటాన్‌చెరు: అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని అత్యంత విలువైన చెరువు శిఖం భూమిని పరులు కాజేసేందుకు కుట్ర పన్నుతున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువు పరిధిలోని శిఖం భూమి కబ్జాకు గురువుతోంది. గతంలో కొందరు పంచాయతీ పెద్దలు తీసుకున్న తప్పుడు నిర్ణయంతో శంభునికుంట చెరువు మధ్యలో నుంచి రోడ్డు వేశారు. అది కాస్తా ఇప్పుడు మొత్తం అంతర్థానమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. చెరువు మధ్యలో రోడ్డుకు ఇరువైపులా పుట్‌పాత్ వ్యాపారాలు, వినాయక మండపాల నెపంతో కొందరు రాజకీయ నాయకులు కబ్జా చేయాలనే ఎత్తులు వేస్తున్నారు. స్థానిక రాజకీయ నాయకులే దాన్ని కబ్జా చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. తాజాగా కొందరు అక్కడ జేసీబీలను నిలబెట్టే అడ్డాగా మార్చారు. ఈ చెరువు పరిసర ప్రాంతాల్లోని కాలనీల్లో గజం విలువ రూ.20 వేలకు పైనే ఉంది. అక్కడ చెరువును ఆనుకుని ఉన్న భూమి అంతకు రెండు రేట్ల కంటే ఎక్కువే ఉంటుంది. కొందరు నాయకులు కోట్లాది రూపాయల విలువు చేసే భూమిని కాజేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ఈ చెరువులోని ఆలయం చుట్టూ మట్టిపోసి కబ్జాకు పాల్పడుతున్నారు. శంభునికుంటలో రోడ్డును ఆనుకుని పంచాయతీ వారే చెత్తను తెచ్చి డంప్ చేస్తున్నారు. దానిపై ప్రైవేటు వ్యక్తులు రాత్రికి రాత్రి మట్టి నింపి పుట్‌పాత్ వ్యాపారులను తెచ్చి కూర్చోపెడుతున్నారు. ఇదంతా ఓ ప్రణాళికాబద్ధంగా కొన్ని నెలలుగా సాగుతోంది. చిరువ్యాపారులను వెళ్లగొట్టి ఆ ప్రాంతాన్ని అమ్ముకుంటున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో అనేక వాణిజ్య దుకాణాలు, కేంద్రాలు వెలశాయి.

తాజాగా కబ్జాలకు తెరతీశారు. ఈ విషయమై స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వర్‌ను వివరణ కోరగా చెరువు కబ్జా విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చెరువు శిఖం భూమి అన్యాక్రాంతం కాకుండా ట్రెంచ్ కొట్టిస్తామన్నారు.

మినీ FOCUS సాక్షి
పేజీ 7
సంగారెడ్డి | సోమవారం | ఆగస్టు | 28 | 2017



సింగూరు నుంచి నీటి కేటాయింపులు (టీఎంసీల్లో)

‘సింగూరు’ సంక్షిప్తంగా..

ఆయకట్టు : **40** వేల ఎకరాలు

ప్రయోజనం పొందే మండలాలు : **4** (పుల్కల్, అందోలు, సదాశివపేట, మునిపల్లి)

44 గ్రామాలకు ప్రయోజనం

కాల్వల పొడవు : **197** కి.మీ.

ఎడమ కాలువ పొడవు : **24.15** కి.మీ

ప్రధాన కాలువ పొడవు : **24.10** కి.మీ



పడావు నేలల్లో..
సింగూరు పరవళ్లు

40 ఏళ్ల తర్వాత.. 40 వేల ఎకరాలకు.. - కాళేశ్వరం ద్వారా మరో 35వేల ఎకరాలకు నీరు

సంగారెడ్డి నుంచి కల్వల మల్లికార్జున్‌రెడ్డి :

ఉమ్మడి మెదక్ జిల్లా మీదుగా 120 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మంజీరాపై 1976లో ‘సింగూరు ప్రాజెక్టు’ నిర్మించారు. మంజీర పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. నిజాం హయాంలో నిర్మితమైన ఘణపూర్, నిజాంసాగర్ పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటి. ప్రాజెక్టు పూర్తయినా సాగునీటి కాలువలు తవ్వకుండా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు నీటిని వినియోగించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1980 అక్టోబర్ 31న జీఓ 455ను విడుదల చేశారు. అయితే సాగునీరు ఇచ్చే దిశగా అప్పటి ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

వైఎస్ చేతుల మీదుగా..!

సింగూరు నీళ్లను సాగునీటి అవసరాలకు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ఆందోళనలు జరిగాయి. ఎన్నికల హామీలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2006 జూన్ 7న రూ.88.99 కోట్ల అంచనాతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటుగా ఎత్తిపోతలకు రూ.32.68 కోట్లు కలుపుకుని మొత్తంగా 121.67 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టి.హరీశ్‌రావు చొరవతో కాలువల పనులు పూర్తి కాగా.. ప్రస్తుతం గేట్ల మరమ్మతు పనులు పూర్తి కావొచ్చాయి.

తొలిసారిగా పంట పొలాలకు...

ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి గత ఏడాది యాసంగిలో కాలువలు, చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది కూడా నాలుగు మండలాల్లోని 44 గ్రామాల పరిధిలో 40వేల ఆయకట్టుకు నీరు అందించడం లక్ష్యంగా నీటిని విడుదల చేశారు. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయల సాగుతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. ఉపాధి వేటలో హైదరాబాద్ వలస వెళ్లిన కుటుంబాలు తిరిగొస్తున్నాయి. సింగూరు జలాశయంలో గతేడాది 59.06లక్షల చేప పిల్లలను వదిలారు.




‘సింగూరు’ ప్రత్యేకత

గోదావరికి ఉపనది అయిన మంజీరా నదిపై పుల్కల్ మండలం సింగూరు వద్ద 29.91 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 1976లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. రూ.29.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తయ్యే నాటికి రూ.130 కోట్లకు చేరింది. ఎర్త్‌డ్యాం, స్పిల్‌వే, పవర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత.. 1999లో తొలిసారిగా ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత మంజీరాపై పుల్కుర్తి, సింగూరు వద్ద వంతెనలు నిర్మించారు. ఎర్త్‌డ్యాం మొత్తం పొడవు 7.11 కి.మీ.. గేట్లకు ఎడమవైపున 3.993 కిలోమీటర్లు, కుడివైపున 3.120 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 327 మీటర్ల పొడవున ఉన్న రాతి కట్టడంపై 17 గేట్లను ఏర్పాటు చేశారు.

ఐదేళ్లలో సింగూరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో (మిలియన్ ఘనపుటడుగుల్లో)

సంవత్సరం	ఇన్‌ఫ్లో	ఔట్‌ఫ్లో
2012-13	6,082	11,639
2013-14	27,516	8,798
2014-15	4,122	87,600
2015-16	2,061	5,854
2016-17	1,05,987	88,798



మూడో‘సారి’.. 58%

అత్యధిక జిల్లాల్లో జోరుతగ్గిన హరితహారం.. ఇప్పటికే ‘లక్ష్యం’లో సగమే పూర్తి

సూర్యాపేట నుంచి నాగరాజు కాకోళ్ల :

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది. ఈ విడతలో అన్ని జిల్లాల్లో 37.90 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో ఇప్పటివరకు 22.17 కోట్ల మొక్కలనే నాటగలిగారు. ఖమ్మం జిల్లాలో లక్ష్యం మేర మొక్కలు నాటగా సంగారెడ్డి జిల్లా హరితహారంలో బాగా వెనుకబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 24 శాతం మేర ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, మరో 130 కోట్ల మొక్కలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటాలని నిర్ణయించారు. మొదటి విడతలో 15.86 కోట్లు, రెండో విడతలో 31.67 కోట్ల మొక్కలను నాటారు.

లక్ష్యంలో 50 శాతమే..

సూర్యాపేట, మహబూబాబాద్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, వనపర్తి, మహబూబ్‌నగర్, మెదక్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, గద్వాల, సంగారెడ్డి జిల్లాల్లో ఇచ్చిన లక్ష్యంలో 50 శాతంలోపు మొక్కలు మాత్రమే నాటారు.


ఇంకా 15 కోట్ల మొక్కలు


ఇంకా 42 శాతం మొక్కలు.. అంటే 15.73 కోట్ల మొక్కలు నాటాల్సి ఉంది. సెప్టెంబర్ వరకు వర్షాకాలం పూర్తవుతుంది. అప్పటిలోగా మిగతా 15.73 కోట్ల మొక్కలు నాటడంలో అధికార యంత్రాంగం సఫలం అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.

“ వర్షాభావం కారణంగా డిసెంబర్ మాసాంతం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

హరితహారంలో ఖమ్మం జిల్లా తర్వాత జనగామ, ఆదిలాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

హరితహారం కార్యక్రమం ముందుకు సాగకపోవడానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణంగా తెలుస్తోంది. రెండో విడతలో నాటిన చాలా వరకు మొక్కలు పరిరక్షణ లేక ఎండిపోయిన విషయం తెలిసిందే. ”





13 50 శాతం లోపు మొక్కలు నాటిన జిల్లాలు రాష్ట్రంలో 13 ఉన్నాయి.

17 రాష్ట్రంలో 17 జిల్లాల్లో 50 శాతానికిపైగా మొక్కలు నాటారు.

హరితహారంలో వెనుకబడిన కొన్ని జిల్లాలు..

జిల్లా	లక్ష్యం	నాటినవి (లక్షల్లో)
సిద్దిపేట	200.00	78.29
వనపర్తి	80.00	41.10
మహబూబ్‌నగర్	200.00	59.77
మెదక్	130.00	70.94
వికారాబాద్	125.00	45.82
నిర్మల్	100.00	33.12
భూపాలపల్లి	115.00	72.40
గద్వాల	80.00	53.47

నేనూ రైతు బిడ్డనే..

నాకెంతో ఆనందంగా.. గర్వంగా ఉంది..

'సాక్షి' ఇంటర్వ్యూలో దాశరథి రంగాచార్య సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ జయప్రకాశ్

రేగోడ్(మెదక్): నాడు అన్నదాతలకు రెక్కాడ నిదే డొక్కాడని పరిస్థితి. పొద్దంతా కష్టం చేసినా ప్రతిఫలం దక్కేది కాదు. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టినా.. దిగుబడులు తగ్గడమే కాదు.. మద్దతు ధర కూడా వచ్చేది కాదు. తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను చూసి వారికి చేదోడు వాదోడుగా నిలిచాడో వ్యక్తి.. తాను ఇప్పుడో గొప్ప రచయిత..

మహబూబ్‌నగర్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని దేవుని తిర్మాలాపురం గ్రామానికి చెందిన డాక్టర్ వన్నోజ్ జయప్రకాశ్ తన గ్రామంలోనే పదో తరగతి పూర్తి చేసుకుని హైదరాబాద్ నగరానికి బయలుదేరాడు. పెద్దమ్మ, పెద్దనాన్నల ప్రోత్సాహంతో ముందుకు సాగాడు. ఎన్నో కష్టాలను ఓర్చుకుని తెలుగు పీజీటీగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాడు. ఎన్నో వ్యాసాలు, కథలు, నవలలు రాశాడు. ఈ క్రమంలోనే డాక్టర్ జయప్రకాశ్‌కు సుప్రసిద్ధ రచయిత దాశరథి రంగాచార్య సాహిత్య పురస్కారం దక్కింది. ఈ పురస్కారాన్ని ఈనెల 24న సాయంత్రం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి నుంచి ఆయన అందుకున్నారు. సుప్రసిద్ధ రచయిత డాక్టర్ దాశరథి రంగాచార్య స్మారక పురస్కారం దక్కడం రైతు బిడ్డగా తనకు ఎంతో ఆనందంగా ఉందని 'దాశరథి రంగాచార్య స్మారక పురస్కార గ్రహీత, డాక్టర్ వన్నోజ్ జయప్రకాశ్ ఆదివారం 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

సాక్షి : మీ పూర్తి పేరు?

జేపీ : డాక్టర్ వన్నోజ్ జయప్రకాశ్

సాక్షి : మీ అమ్మానాన్న ఏం చేస్తుంటారు?

జేపీ : అమ్మా నాన్న అలివేలు, వేణుగోపాల్. నాకు ఓ తమ్ముడు, ఓ చెల్లి ఉంది. మాది పేద రైతు కుటుంబం.

ఐదెకరాల భూమి ఉంది. చిన్న వయస్సులో పంటలు బాగా పండేవి. కానీ ఆ తర్వాత పంటలు సరిగా పండ లేదు. పదో తరగతి వరకు నేనూ వ్యవసాయం పనులు చేశాను.

సాక్షి : మీరు ఎంత వరకు చదువుకున్నారు?

జేపీ : మాది మహబూబ్‌నగర్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని దేవుని తిర్మాలాపురం గ్రామం. మా గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్నత విద్యను పూర్తి చేశా. హైదరాబాద్‌లోని చారిత్రాత్మకమైన తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాలలో తెలుగు ప్రత్యేక అంశంగా ఇంటర్ నుంచి ఎంఏ కళాశాల విద్యను అభ్యసించా. సారస్వత పరిషత్‌లోనే తెలుగు పండిత శిక్షణ పూర్తి చేశా. ఆ తర్వాత 'డాక్టర్ దాశరథి రంగాచార్య సాహిత్య జీవిత ప్రస్థానం' అనే అంశంపై పరిశోధనా వ్యాసాన్ని సమర్పించి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాచ్యవిభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందాను.

సాక్షి : మీరు సాహిత్యంపై అభిమానం పెంచుకోవడానికి కారణాలు?

జేపీ : హైదరాబాద్‌లోని పరిషత్ సాయం కళాశాలలో చదువును పూర్తి చేశా. తెలుగు ప్రత్యేక అంశంగా చదువు కొనసాగించడం.. సారస్వత పరిషత్‌లో క్రమం తప్పకుండా తెలుగు సాహితీవేత్తల ప్రసంగాలు వినడం.. తెలుగు సాహిత్యానికి నిలయమైన విశాలాంధ్ర ప్రచురణాలయంలో తెలుగు సాహిత్యాన్ని చదవడం.. కవులను.. రచయితలను స్వయంగా కలుసుకుని మాట్లాడడం వంటి అంశాలు సాహిత్యంపై నేను అభిమానం పెంచుకోవడానికి కారణమయ్యాయి. నాడు విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకవర్గంలో ఉన్న డాక్టర్ ఏటుకూరి ప్రసాద్, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, ఆచార్య కేతువిశ్వనాథరెడ్డి వంటి రచయితల నుంచి స్ఫూర్తితోనే పరిశోధన వైపుగా అడుగులు వేశాను. వ్యాసాలు, కథలు, కవితలు రాస్తున్నాను.

సాక్షి : మీకున్న అనుభవాలతో సాహిత్యంలో ఇంకెవరినైనా ప్రోత్సహిస్తున్నారా?

జేపీ : సాహిత్యంలో నాకున్న అనుభవంతో నా మిత్రులకు పీహెచ్‌డీ పరిశోధనలు చేసేందుకు ప్రోత్సహిస్తున్నాను. పరిశోధక మిత్రులకు వచ్చే సందేహాలను తీరుస్తూ.. నాకు తెలిసినంతలో మార్గనిర్దేశం చేస్తున్నాను.

సాక్షి : సాహిత్యంలో మీరు చేసిన కృషి ఏంటి?

జేపీ : డాక్టర్ దాశరథి రంగాచార్య సాహిత్య జీవిత ప్రస్థానం పరిశోధన గ్రంథాన్ని రాశాను. దీన్ని విశాలాంధ్ర ప్రచురణాలయం వారు విప్లవం నుంచి వేదం వరకు పేరుతో ప్రచురించారు. దాశరథి రంగాచార్య మరణించిన తర్వాత ఆయనకు అక్షర నీరాజనాలు అర్పిస్తూ 'దాశరథి రంగాచార్య నవలల పరిచయం–పరిశీలన, అనే గ్రంథాన్ని ప్రచురించాను. తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు అకాడమి వారికి దాశరథి రంగాచార్య మోనోగ్రాఫ్‌ను రాశాను. ఆ తర్వాత వివిధ దినపత్రికలు, టీవీ చానళ్లలో పనిచేశాను.

సాక్షి : సాహిత్యంపరంగా మీకున్న అర్హతలు ఏంటి?

జేపీ : ఎంఏ తెలుగు, పీహెచ్‌డీ, తెలుగు పండిత శిక్షణ పూర్తి చేశాను. జాతీయ అర్హత పరీక్షలో పాసయ్యాను.

సాక్షి : మీ జీవితం ఎలా సాగింది?

జేపీ : మాకున్న కొద్దిపాటి భూమిలో పొద్దంతా పనిచేసినా.. మాకు సరిపోయేంత పని ఉండేది కాదు. ఉన్నత విద్య అనంతరం గ్రామం నుంచి అందరూ హైదరాబాద్‌కు వెళుతుండే వారు. నేనూ హైదరాబాద్ వచ్చేశా. ఇబ్బందులను అలవాటుగా చేసుకుని కాలం గడిపేవాళ్లం.

సాక్షి : మీ జీవితంలో మరిచిపోలేని ఏదైనా సంఘటన ఉందా?

జేపీ : పీహెచ్‌డీ రావడం నాకు గొప్ప విషయం. చాలామందికి రాదు. నా చిన్న వయస్సులో సాధించుకోవడం, గొప్పగొప్ప వాళ్లను కలిసే భాగ్యం కలిగింది. మీడియాలో పనిచేస్తున్నప్పుడు కూడా ఆనందంగా ఉండేది.

సాక్షి : మీరు ఈ స్థాయికి రావడానికి ఎవరి ప్రోత్సాహం లభించింది.

జేపీ : కష్టపడి చదివాను. స్వయంకృషి పట్టుదలతో ఎదిగాను. నేను ఈ స్థాయికి రావడానికి పెద్దమ్మలు, పెద్దనాన్నల ప్రోత్సాహం ఎంతో ఉంది. వాళ్లు లేనిది నేను లేను.

సాక్షి : సుప్రసిద్ధ రచయిత దాశరథి రంగాచార్య స్మారక పురస్కారం రావడంతో మీరు ఏవిధంగా ఫీలవుతున్నారు?

జేపీ : నాకు గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో స్వయంగా డాక్టర్ దాశరథి రంగాచార్య పాల్గొన్నారు. ఎన్నో నవలలు రాసి ఈ తరం వారికి అందించారు. ఇలాంటి గొప్ప వ్యక్తి పేరుతో పురస్కారం రావడం ఆనందంగా ఉంది. ఆయన మార్గంలో నడిచేందుకు కృషి చేస్తాను.


డాక్టర్ దాశరథి రంగాచార్య దంపతులతో జయప్రకాశ్ (ఫైల్)


మహాప్రస్థానం గ్రంథాన్ని చదువుతున్న జయప్రకాశ్


సుప్రసిద్ధ రచయిత దాశరథి రంగాచార్య స్మారక పురస్కారాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి నుంచి అందుకుంటున్న డాక్టర్ జయప్రకాశ్ (ఫైల్)

కళకళలాడుతున్న సింగూరు

పుల్‌కల్(అందోల్): గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సింగూరు ప్రాజెక్టులో క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. ఇప్పటివరకు కురిసిన వర్షంతో ప్రాజెక్టులోకి వచ్చే వరద నీరంతా ఈ జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాలదే కావడంతో పెద్దమొత్తంలో వరదనీరు చేరలేదు. తాజాగా శనివారం కర్నాటక నుంచి నీటి ప్రవాహం మొదలైంది. శనివారం ఒక్క రోజే 10.820 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 521.450 నీటిమట్టానికి చేరింది. 19.90 టీఎంసీల నీటిమట్టం ఉంది. మరో రెండు రోజులు భారీ వర్షాలతో పాటు ఎగువప్రాంతం నుంచి వరదనీరు ఉధృతంగా రావడంతో రెండు మూడు రోజుల్లో ప్రాజెక్టులోకి మరో ఐదు టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉందని ప్రాజెక్టు డీఈ బాలగణేశ్ తెలిపారు.


సింగూరు ప్రాజెక్టులో నీటిమట్టం 521.5 మీటర్లు


సింగూరు ప్రాజెక్టులోకి పెరుగుతున్న నీటి మట్టం

ఏక దంతాయ.. బహురూపాయ..

విభిన్న రూపాలతో ప్రత్యేకంగా వివిధ రంగులతో అలంకరించిన మండపాల్లో భక్తులు ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహాలు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. పర్యావరణ పరిరక్షణ కోసం పరితపించే భక్తులు గణపతి ప్రతిమలను తమ తమ మండపాల్లో నెలకొల్పారు. మూడో రోజూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– 'సాక్షి' నెట్‌వర్క్

ప్రకృతికి దగ్గరగా ఉండమన్నది నీ పూజ..
ఫల, పుష్ప, పత్రాదుల పూజకి అదే అర్థం..
కృత్రిమ రసాయనాల సమ్మేళనం.. నీ ప్రతిమ నిర్మాణం
స్వచ్ఛ జలాలను చేస్తున్నారు కలుషితం..
ముందుతరాలకు మిగులుస్తున్నారు.. ప్రదూషిత పర్యావరణం..


సంగారెడ్డి ఐబీ గెస్ట్‌హౌస్ ఎదుట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో..


జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని ఆర్యనగర్‌లో పూజలందుకుంటున్న భారీ వినాయకుడు


నర్సాపూర్: ఛత్రపతి యువసేన సంఘం సభ్యులు ప్రతిష్ఠించిన వినాయకుడు


జహీరాబాద్ టౌన్: రాచన్నపేట వినాయకుడి సన్నిధిలో తెలంగాణ తల్లి విగ్రహం


సంగారెడ్డిలోని గంజ మైదాన్‌లో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో 18 అడుగుల వినాయకుడు


సంగారెడ్డి ఫలపరిశోధన కేంద్రం ఎదుట



దుబ్బాకరూరల్: దుబ్బాకలో శ్రీరామసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం


నారాయణఖేడ్: శాస్త్రీనగర్‌లో విభిన్న రూపుడు



పటాన్‌చెరు టౌన్: సింఫనీ హోమ్స్‌లో మట్టి వినాయకుడు



నారాయణఖేడ్: బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం


మెదక్‌రూరల్: మెదక్‌లో ఫ్రెండ్స్ యూత్ మట్టి గణపతి


కోలిగడ్డ హనుమాన్ ఆలయంలో..


ముత్యాలమ్మ ఆలయ గణేశ్ మండలి


బారాహిమామ్‌లోని బ్రహ్మంగారి ఆలయంలో..


చమన్‌లోని హనుమాన్ ఆలయంలో..

అర్ధాకలితో అలమటిస్తున్న విద్యార్థులు

- ఉప్మాలో పురుగులు
- కుళ్లిన కూరగాయలు
- వార్డెన్ల ఇష్టారాజ్యం
- హాస్టల్ విద్యార్థులకు శాపం
- పట్టించుకోని అధికారులు




మెదక్ బీసీ వసతి గృహంలో పెట్టిన ఉప్మాలో పురుగులు, ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు(ఫైల్)

మెదక్‌జోన్: నిరుపేద విద్యార్థులకు వసతి గృహాలే దేవాలయాలు. వార్డెన్ల కక్కుర్తితో సరైన భోజనం అందక విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారనే ఆరోపణలున్నాయి. ఓ వసతి గృహంలో ఇటీవల పురుగుల ఉప్మాతో టిఫిన్ పెట్టారు. మరో వసతి గృహంలో కుళ్లిన కూరగాయాలు, విద్యార్థులకు చాలీచాలని భోజనం పెట్టి వారి కడుపులు మాడ్చుతున్నారు. ఇటీవల జరిగిన ఈ రెండు సంఘటనలు వసతి గృహాల్లో పేద విద్యార్థుల కష్టాలకు అద్దం పడుతున్నాయి. మెదక్ జిల్లా కేంద్రంలోని బీసీ వసతి గృహంలో విద్యార్థులకు ఇటీవల ఉదయం పూట పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయి. విద్యార్థులు బీసీ విద్యార్థి సంఘం నాయకులకు సమాచారం అందించారు. విద్యార్థి సంఘం నాయకులు సంబంధిత జిల్లా అధికారికి సమాచారం ఇచ్చినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. హవేళిఘణాపూర్ మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో సైతం కుళ్లిన కూరగాయలు, చాలీచాలని మెనూతో విద్యార్థులకు బోజనం పెడుతుండటంతో అర్ధాకలితో అలమటిస్తున్నారు. కుళ్లిన కూరగాయలతో భోజనం పెట్టడంతో చాలా మంది విద్యార్థులు తమ ఇళ్ల నుంచి తెచ్చుకున్న పచ్చళ్లతో భోజనం చేస్తున్నారని తెలిసింది. విషయం తెలుసుకున్న టీజీవీపీ విద్యార్థి నాయకులు జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారికి తెలియజేశారు. జిల్లా అధికారి హాస్టల్‌కు చేరుకొని సంబంధిత వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వార్డెన్ స్థానంలో మరో వ్యక్తిని నియమిస్తామని అధికారి తెలిపారు. వార్డెన్లు స్థానికంగా ఉండకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. అక్రమాలకు పాల్పడే వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో
45 సహకార బ్యాంకుల ఏర్పాటు

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడేళ్లలో రాష్ట్రంలో 45 సహకార బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు మెదక్ ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో రూ.10 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన సహకార సంఘ భవనాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రామలింగారెడ్డితో కలిసి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. సహకార బ్యాంకులన్నీ ప్రస్తుతం లాభాల బాటలోనే ఉన్నాయని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రామలింగారెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం టీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్మించిన సహకార భవనానికి ఆఫీస్, అదనపు నిర్మాణాలకు ఎమ్మెల్యే నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే రైతులకు పెట్టుబడి పథకం కింద ఎకరాకు రూ.4 వేలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణం, సహకార సంఘం చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా సహకార అధికారి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశం, ఏఎంసీ చైర్మన్ సుజాత, నాయకులు రాజేందర్‌రెడ్డి, మంచుకట్ల శ్రీను, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ నిర్మాణం కుట్రలో భాగమే

మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి



మెదక్‌జోన్: కనీసం స్థానిక మీడియాకు సమాచారం లేకుండా కుట్రలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ భవనం నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన కోసం సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆర్డీఓ కార్యాలయం ప్రాంగణంలోని శిథిలావస్థకు చేరిన ఇరిగేషన్, ఫారెస్ట్, ఆర్డీఓ కార్యాలయాలను తొలగించి వాటి స్థానంలో కలెక్టరేట్ భవనాన్ని నిర్మించాలని మెజార్టీ జిల్లా ప్రజలతో పాటు ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయని తెలిపారు. ఫారెస్ట్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మించేందుకు ఎవరికీ సమాచారం ఇవ్వకుండా రాత్రి వేళలో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ శంకుస్థాపనకు చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. కలెక్టరేట్ భవన నిర్మాణానికి స్థలం సరిపోదని కుట్ర చేసి... రాత్రి వేళలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. మెజార్టీ జిల్లా ప్రజల కోరిక మేరకు ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని శిథిల భవనాలను తొలగించి కలెక్టరేట్ భవనం నిర్మిస్తే అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో బస్సుడిపో, రైల్వేస్టేషన్, చర్చి, కోర్టు తదితర అతి ముఖ్యమైన ప్రదేశాలకు చేరువలో ఉంటుందన్నారు. కుట్ర చేసి కలెక్టరేట్ భవనాన్ని రాజ్‌పల్లి ప్రాంతంలో నిర్మిస్తామంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఇందుకోసం అన్ని పార్టీలతో కలిసి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

టీఆర్ఎస్ నేతలకు సబ్సిడీ ట్రాక్టర్లా?

బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహనాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహనాయుడు

మెదక్ రూరల్: ప్రభుత్వం రైతులకు అందించే వ్యవసాయ సబ్సిడీ ట్రాక్టర్లను టీఆర్ఎస్ నేతలకు అందించడం ఎంతవరకు సమంజసమని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహనాయుడు పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాయాగార్డెన్స్‌లో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమాకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలకు తన వాటా చెల్లించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు ఇస్తామన్న ఎకరాకు రూ.4 వేలను ఈ ఏడాది నుంచే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన వ్యవసాయ ట్రాక్టర్లను టీఆర్ఎస్ నాయకులు ఇవ్వడం బాధాకరమన్నారు. కేంద్రం విడుదల చేస్తున్న సంక్షేమ నిధుల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా ప్రస్తావించకపోవడం సరికాదన్నారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి మాట్లాడుతూ మెదక్ మండలంలోని కోంటూర్ చెర్వును హల్దీవాగు నుంచి లిఫ్ట్‌రిగేషన్ ద్వారా నింపుతామంటూ రెండు సార్లు సర్వేలు చేసి పనుల గురించి ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. మెదక్ ప్రాంతానికే తలమానికంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ఫ్యాక్టరీని మూసివేసి అటు రైతులను, ఇటు కార్మికులను రోడ్డుపాలు చేశారన్నారు. ఎన్డీఎస్ఎల్‌ను పున:ప్రారంభించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సుభాష్‌గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకుడు విజయ్, జిల్లా ఇన్‌చార్జి లింగం, గోపాల్, రాజశేఖర్, శంకర్, శ్రీను, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెదక్‌జోన్: మెదక్ జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్స్‌పార్కు వద్ద టీసీపీఎస్ఈఏ ధర్నా వాల్‌పోస్టర్లను ఆసంఘం నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిడ్డి ఎల్లం మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగ నర్సింలు, రాష్ట్ర కార్యదర్శి చేగూరి దేవరాజ్, పీఆర్టీయూ నాయకులు తాళ్ల శ్రీనివాస్, ఆంజనేయులు, నరేందర్, నర్సింలు వెంకటయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నేడు సర్టిఫికెట్ల అందజేత

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రమైన వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రైజ్‌మనీతో పాటు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు వీజెఎన్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టర్ మహేష్‌రెడ్డి తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం జిల్లాలో ఐదు మండలాల్లోని ఉన్న ఉన్నత పాఠశాల టాపర్లకు బహుమతులు అందజేస్తున్నామని చెప్పారు. వెల్దుర్తి మండలం, జిల్లాలోని మెదక్, చేగుంట, చిన్నశంకరంపేట, రామాయంపేట మండలాల్లోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులందరికీ వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో సన్మానించి ప్రైజ్‌మనీ, సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ చందనదీప్తి, డీఈవో సరోజినీదేవి హాజరవుతున్నారని తెలిపారు.

నేటి ర్యాలీని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న జాక్టో నాయకులు

మెదక్ మున్సిపాలిటీ: ‘సీపీఎస్ అంతం- జాక్టో పంతం’ పేరిట సోమవారం మెదక్ పట్టణంలో భారీ ఎత్తున నిర్వహించనున్న నిరసన ర్యాలీలో ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) నాయకులు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ర్యాలీ అనంతరం డీఈఓకు వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రణిద్‌కుమార్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



మెదక్ మున్సిపాలిటీ: మెదక్ పట్టణంలోని ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక ద్వారకా గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని ఫొటో, వీడియో గ్రాఫర్లంతా పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏ.రామకృష్ణ, కార్యదర్శిగా ఆనంద్, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ప్రభుగౌడ్, చందు, అఖిల శ్రీనివాస్, చంద్రశేఖర్, నాగరాజు, నర్సింలు, ఈశ్వర్, వంశీ, గిరి, శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

కుంట కట్టకు గండి.. పొంచి ఉన్న ప్రమాదం



కట్టకు గండి పడిన దృశ్యం

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని గాంధీనగర్ తక్కల్లకుంటకు మిషన్ కాకతీయ 3వ విడతలో రూ.26 లక్షల వ్యయంతో కుంట మర్మమతు పనులు చేపట్టారు. సదరు కాంట్రాక్టర్ కట్టపై మట్టి పోయకుండానే ఉపాధి హామీలో కూలీలు చేసిన పనులకు మెరుగులు దిద్ది.. పనులు ముగించాడని గ్రామస్తులు బొనగిరి రాజు ఆదివారం ఆరోపించారు. కుంటకు నిర్మించిన తూము వద్ద కట్టకు గండిపడి భారీవర్షాలకు వరద నీళ్ల వస్తే కట్ట తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. మామూలు వర్షాలకు కట్టకు అక్కడక్కడా గండ్లు పడ్డాయని వాటిని పునర్నిర్మాణం చేసి.. కట్ట గండ్లు పూడ్చేయాలని డిమాండ్ చేశారు.

449వ రోజుకు చేరిన వేములఘాట్ దీక్షలు



దీక్షలో కూర్చున్న వేములఘాట్ గ్రామస్తులు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్నసాగర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటితో 449వ రోజుకు చేరాయి. ఆదివారం నాటి దీక్షలో హెచ్.నవీన్, కె.భాను, జి.సాయి, బి.మహేశ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. సిద్దిపేటలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు తమను రాకుండా అడ్డుకుని, టీఆర్ఎస్ నాయకులతో నిర్వహించడం దుర్మార్గమన్నారు. భూనిర్వాసితులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ధర్నా జయప్రదం చేద్దాం: టీపీటీఎఫ్



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

సిద్దిపేట ఎడ్యుకేషన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు కోసం సెప్టెంబర్ ఒకటో తేదీన కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ భవన్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004 సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి వర్తింపచేయనున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, నాయకులు రాఘవేందర్‌రెడ్డి, సత్యనారాయణ, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అశోక్

సిద్దిపేట ఎడ్యుకేషన్: హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్‌ఎం రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులను కులం పేరుతో దూషిస్తూ.. మీకు చదువెందుకని చితక బాదుతున్నాడని ఆరోపించారు. పక్షం రోజుల క్రితం ఓ దళిత విద్యార్థిని చితకబాదినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన యూనిఫారాలను కాదని తాను నిర్ణయించిన దుస్తులనే కుట్టించుకోవాలని ఆంక్షలు విధిస్తున్నాడని తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ గారడీకి కాలం చెల్లింది



సభలో మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్‌రెడ్డి



కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు

- టీపీసీసీ కార్యదర్శి డాక్టర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి
- రాయపోలులో భారీగా యువగర్జన

రాయపోలు(దుబ్బాక): తెలంగాణ సీఎం కేసీఆర్ గారడీ మాటలకు ఇక కాలం చెల్లిపోయినట్టేనని, రానున్న ఎన్నికల్లో ఆయనను, టీఆర్ఎస్ పార్టీని ప్రజలు విశ్వసించబోరని తెలంగాణ పీసీసీ కార్యదర్శి, మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ ఇన్‌చార్జి డా.శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాయపోలులో ఆదివారం ఏర్పాటు చేసిన దుబ్బాక నియోజకవర్గస్థాయి యువగర్జన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్.. ఎన్ని ఉద్యోగాలిచ్చారో చెప్పాలన్నారు. కేవలం ఆయన కుటుంబంలోని నలుగురికి మాత్రమే రాజకీయ ఉద్యోగాలు వచ్చాయని ఆరోపించారు. కేసీఆర్ మాయమాటలకు మోసపోయిన ప్రజలు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను కాదని, టీఆర్ఎస్‌కు పట్టం కట్టారని, కానీ ఆ ప్రజలకు సర్కారు చేసిందేమీ లేదన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మూడేళ్లలో ఎంతమందికి ఇళ్లు ఇచ్చారో జవాబు చెప్పాలన్నారు. ప్రభుత్వంలో హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకు కేవలం నలుగురు వ్యక్తులపైనే పాలన కొనసాగుతోందని, కేబినెట్‌లోని ఒక్క మంత్రి కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలోని మహిళా మంత్రులకు సాటిరారన్నారు. తెలంగాణ సాధించేందుకు పోరాటం చేసిన యువత, విద్యార్థులే రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు గుణపాఠం చెబుతారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. అంతకుముందుకు దౌల్తాబాద్, కోనాపూర్, గోవిందాపూర్, ఉప్పర్‌పల్లి, తిమ్మక్కపల్లి, రాయపోలు గ్రామాల్లో పార్టీ జండాలను ఆవిష్కరించారు. అక్కడి నుంచి రాయపోలు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, దౌల్తాబాద్, రాయపోలు, తొగుట, చేగుంట మండల పార్టీల అధ్యక్షుడు దశరథరెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, వెంకటరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, భూపతిరావు, కిష్టారెడ్డి, దార సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవులు పెడదాం: తపస్

సిద్దిపేట ఎడ్యుకేషన్: ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోదం లభించినందున ప్రభుత్వం వెంటనే నూతన సర్వీస్ రూల్స్‌ను రూపొందించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర కార్యదర్శి సింగోజు జనార్దన్ డిమాండ్ చేశారు. శిశుమందిర్‌లో ఆదివారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. సీపీఎస్ విధానంతో ఎంతోమంది ఉద్యోగుల కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రిక్కల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటో తేదీన ఉపాధ్యాయులంతా సామూహిక సెలవుపెట్టి కలెక్టరేట్ ఎదుట జరుగనున్న ధర్నాలో పాల్గొనాలన్నారు. దసరా పండుగలోగా రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయకపోతే దశల వారీగా



మాట్లాడుతున్న తపస్ నేతలు

ఉద్యమాలు, రిలే దీక్షలు ప్రారంభిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వంగ నర్సిరెడ్డి, మహేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, వీరేశం, బాలభాస్కర్, రవి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బూర విజయకు సన్మానం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట, జనగాం జిల్లా స్త్రీ,శిశు సంక్షేమశాఖ రీజినల్ కన్వీనర్ బూర విజయను ఆదివారం పద్మశాలి చేనేత తెలంగాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు అండగా ఉండాలని, పేదకార్మికులకు డబుల్ బెడ్ ద్రూం ఇండ్లు, పింఛన్ లేని వారికి పింఛన్లు ఇప్పించాలని కోరారు.

కార్యక్రమంలో సత్యనారాయణ, తుమ్మ వెంకటేశం, రఘునందన్, బాలకిషన్, రాజు రవీందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉంటాం

టీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్సింలు

సిద్దిపేటఅర్బన్: అటవీశాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు అండగా ఉంటామని టీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్సింలు స్పష్టం చేశారు. పట్టణంలోని పద్మశాలి భవనంలో ఆదివారం అటవీ శాఖ కార్మికుల జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇన్‌చార్జి రూప్‌సింగ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతోందన్నారు. 365 రోజులు పనిచేస్తున్న కార్మికులకు జీఓ.3 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కొన్ని జిల్లాలో జీఓ.3 ప్రకారంగానే చెల్లిస్తున్నారని తెలిపారు. అధికశాతం జిల్లాలో రూ.6,500 వేతనాలు చెలిస్తున్నారన్నారు. కొందరు ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వానికి సరైన నివేదిక ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం అడుతున్నారన్నారు. అటవీ ప్రాంతంలో రాత్రి, పగలు పనిచేసే కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారుతున్నాయన్నారు. ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందితే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.18,500 ఇచ్చి.. ఆ వేతనాన్ని బ్యాంక్ ద్వారా చెల్లించాలన్నారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్‌తోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఐలారెడ్డి, సత్యనారాయణగౌడ్, మధు, నర్సింలు, సిద్దేశ్వర్, రవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింలు

జిల్లా కార్యవర్గం ఎన్నిక..

టీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మంచె నర్సింలు, అధ్యక్షుడిగా నల్ల మల్లేశం, ఉపాధ్యక్షులుగా అంకుష్, శంకర్, ప్రధాన కార్యదర్శిగా హరిశంకర్, కార్యదర్శిగా బాల పోచయ్య, కోశాధికారిగా భూపతి, సభ్యులుగా మహేశ్ ఎన్నికయ్యారు.

పాడిరైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్



గుండారంలో డెయిరీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని గుండారంలో కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు పాడిగేదెలతో అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. మహిళా సంఘ భవనం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరీ చైర్మన్ గంగామోహన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్ పోచయ్య, రామలింగారెడ్డి, రాములు, రాంనరేశ్, రాజయ్య, అజీజ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో చేపట్టే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను విస్మరించడం తగదని, ఫ్లెక్సీల్లో మా ఫొటోలు లేకుండా ముద్రించినందుకు గైర్హాజరయినట్లు సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీ సభ్యుడు గురువారెడ్డి తెలిపారు.

12 మన సంగారెడ్డి
సాక్షి సంగారెడ్డి
సోమవారం । ఆగస్టు । 28 । 2017



వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
లై: సితార
జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15
నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

భక్తిశ్రద్ధలతో పూజలు



శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

సదాశివపేట: పట్టణంలోని శ్రీ చెన్నబసవేశ్వర మందిరం శ్రావణమాస ముగింపు కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి ముగించారు. ఈ సందర్భంగా సామూహిక అభిషేకాలు, పట్టణ పురవీధుల గుండా మహిళలు కళశాల ఊరేగింపు , రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉల్లిగడ్డ నాగరాజు, శివకుమార్, శాంత్‌కుమార్, కూర నాగరాజు, పాండురంగారెడ్డి, కమిటీ అధ్యక్షుడు జీర్లపల్లి వెంకటేశం, కందిమల్లేశం, గోనే శ్రీనివాస్, మల్లికార్జున, అశోక్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన పత్తిపంట



సంగారెడ్డి రూరల్:మండల పరిధిలోని చెర్యాల్ శివారులో కోమటి చెరువు ఫీడర్ చానెల్‌కు గండిపడి ఆయకట్టు కింద సాగు చేస్తున్న పత్తిపంట కొట్టుకుపోయింది. రెండు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షానికి అక్కడక్కడ చెరువులు, కుంటల్లో కొంత మేర నీరు వచ్చింది. కోమటిచెరువు ఫీడర్ చానెల్ నీటి ధాటికి గండి పడింది. దీంతో దిగువన ఉన్న పంట పొలాల్లో సాగు చేస్తున్న పంటలు కొట్టుకుపోయాయి. వేలాది రూపాయాలు పెట్టుబడి పెట్టి తనకు గల ఆరు ఎకరాల్లో వేసిన పత్తి పంట నీటి పాలైందని చెర్యాలకి చెందిన రైతు అమృత ఆవేదన వ్యక్తం చేశారు.



దప్పిక తీరేలా..

సంగారెడ్డి మండలంలోని చెర్లగూడెం శివారులో పశువుల నీటి తొట్టి వద్ద నీరు తాగేందుకు వచ్చిన గొర్రెలు క్రమపద్ధతిలో ఒకదాని తర్వాత మరొకటి నీరు తాగుతున్న దృశ్యాన్ని 'సాక్షి' తన కెమెరాలో బంధించింది.

-సంగారెడ్డి రూరల్

సీపీఐ నాయకుల నిరసన

సదాశివపేట: అధికారులు ప్రజాప్రతినిధులు మారుతున్న సిద్ధాపూర్ కాలనీ బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టడం లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.తాజొద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. కమలాబాయి వెంచర్ సమీపంలోని బీటీ రోడ్డుపై ఆదివారం సీపీఐ నాయకులు, సిద్ధాపూర్ కాలనీవాసులు దుస్తులు ఉతికి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ రోడ్డుపై పడిన పెద్దపెద్ద గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామన్నారు ప్రతి ఏటా ఏదోక రకంగా నిరసన తెలియజేస్తున్నా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సిద్ధాపూర్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ సిద్ధాపూర్ కాలనీ అధ్యక్షుడు రఫియొద్దిన్, నాయకులు హుస్సేన్, రవి, డాక్టర్ అంజయ్య, అశోక్, రాములు, అఫ్జల్, పాషా, సాధిక్ అలీ కాలనీ వాసులు పాల్గొన్నారు,



దుస్తులు ఉతుకుతూ నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సంగారెడ్డి రూరల్:రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి తెలిపారు. సంగారెడ్డిలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని కులబ్‌గూర్ శివారులో రూ.75 లక్షలతో పశువుల మార్కెట్ యార్డు నిర్మాణం పనులు పూర్తి అయ్యాయన్నారు. ఇప్పటి వరకు ఓ ప్రైవేట్ స్థలంలో పశువుల సంత నిర్వహిస్తుండటం వల్ల రైతులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడేవారన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలోపెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మంత్రి హరీశ్‌రావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారన్నారు. వెంటనే మంత్రి రూ.65 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. రూ.12 లక్షలతో సంతకు వచ్చే రైతుల విశ్రాంతి కోసం కొత్తగా రెండు షెడ్లు, రూ.21.50 లక్షలతోసంత చుట్టు కంపౌండ్‌వాల్ నిర్మాణం, రూ.8.50 లక్షలతో బోర్‌వెల్ ఏర్పాటు, నీటి సదుపాయం కోసం మినీ వాటర్ ట్యాంకులను నిర్మించినట్లు వివరించారు. రూ.10లక్షలతో పశువులను వాహనాల్లో ఎక్కించేందుకు రెండు దిమ్మెలు, విద్యుత్ సరఫరా పనులు, రూ.3.50 లక్షలతో గుంతలుగా ఉన్న స్థలాన్ని చదును చేయడం, రూ.12 లక్షలతో సంగారెడ్డి–జోగిపేట రోడ్డు నుంచి సంత వరకు ఫార్మేషన్ రోడ్డు ఏర్పాటు చేశారని వివరించారు. ఈ మార్కెట్ యార్డును సోమవారం ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్ గౌడ్, సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, గ్రంథాలయసంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబాన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, అశోక్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు , నాయకులున్నారు.

నిమజ్జనానికి సహకరించాలి

సదాశివపేట(సంగారెడ్డి): శాంతియుత నిమజ్జనోత్సవానికి ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు కోరారు, ఆదివారం పట్టణంలోని శ్రీ రామమందిరంలో వినాయక నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాండప్ప ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహాలకు లక్కీడ్రా ద్వారా నంబర్లు కేటాయించారు, పట్టణ పరిధిలోని పలు మందిరాల్లో ప్రతిష్ఠించిన వినాయకులకు 1 నుంచి 10 వరకు లక్కీడ్రా లేకుండా వరుస నంబర్లు కేటాయించారు.11 నుంచి 95 విగ్రహాలకు లక్కీడ్రా ద్వారా నంబర్లు కేటాయించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం తదితరులున్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం

సదాశివపేట: పీఆర్‌టీయు మండల అధ్యక్షుడుగా డి. ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పి. మధుసూదన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో పీఆర్‌టీయూ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా బి.విరాట్‌స్వరూప్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎం, సుమలత, కార్యదర్శిగా సీహెచ్, సాయిబాబా, మహిళా కార్యదర్శిగా బి. జయంతి, ఉపాధ్యక్షులుగా బీఎస్ నారాయణరావు, కాంప్లెక్స్ కార్యదర్శులుగా రమేష్‌కుమార్, రాజు, విజయరావ్, అక్బలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి నర్సింలు, నాయకులున్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి



అభినందిస్తున్న జయప్రకాష్‌రెడ్డి

సదాశివపేట: యువకులందరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు, ఆదివారం పట్టణంలోని హస్త ఫంక్షన్ హాలులో హెల్పింగ్ వ్యాండ్ ఫర్ నీడ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి బాధితుల గురించి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తలస్సేమియా చాల ప్రాణాంతకమైన వ్యాధియని ఆయన తెలిపారు.ఈ వ్యాధి సోకిన వారికి 21 రోజులకు ఒకసారి తప్పని సరిగా రక్తం మార్చాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: హార్టికల్చర్



సతీష్
విస్తరణాధికారి

ప్రశ్న: బిందు సేద్యం ద్వారా రైతులకు ఇచ్చే రాయితీ ఎంత?
జవాబు: మైక్రో ఇరిగేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 5హెక్టార్ల వరకు వంద శాతం, బీసీ సన్నకారు రైతులకు 90శాతం, ఇతరులకు 80శాతం రాయితీలు ఇస్తాం.
ప్రశ్న: బిందు సేద్యం కోసం రైతులు ఎక్కడ ఎలా దరఖాస్తు చేసుకోవాలి?
జవాబు:రైతులు ఆన్‌లైన్‌లో పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాతో దరఖాస్తు చేసుకోవాలి.
ప్రశ్న: స్ప్రింక్లర్లను ఎంత రాయితీపై రైతులకు పంపిణీ చేస్తారు?
జవాబు:స్ప్రింక్లర్లను అన్ని కేటగిరి రైతులకు 75శాతం రాయితీపై పంపిణీ చేస్తాం
ప్రశ్న: తీగజాతి కూరగాయలు సాగు చేసేందుకు రైతులకు ఇచ్చే రాయితీ ఎంత?
జవాబు: తీగజాతి కూరగాయలను సాగుచేసుకోవడానికి పందిరి ఏర్పాటు కోసం 50రాయితీతో ప్రతి ఎకరాకు రూ.లక్ష ఇస్తాం.
ప్రశ్న: తోటల సాగు కోసం రైతులకు ఇచ్చే సహాయం ఎంత?
జవాబు: నిమ్మ, జామ, దానిమ్మ తదితర పండ్ల తోటలను సాగు చేసిన రైతులకు మొక్కకు రూ.15 చొప్పున మూడేళ్ల వరకు ఇస్తాం.
ప్రశ్న: ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారా?
జవాబు:ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

-సదాశివపేట రూరల్(సంగారెడ్డి)

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
1) మన్నార్ సింధుశాఖ
2) చిలకా సరస్సు
3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
4) గోదావరి డెల్టా

2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
2) నౌరా దీవులు – కచ్ తీరం
3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం

3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
3) పులికాట్ సరస్సు
4) మన్నార్ సింధుశాఖ

4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
ii) సాగర్ b) కథియవార్ తీరం
iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
iv) బైసాలా d) గంగాడెల్టా
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-d, iii-a, iv-b
3) i-b, ii-d, iii-a, iv-c
4) i-c, ii-a, iii-d, iv-b

5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) కేరళ
3) గుజరాత్ 4) ఒడిశా

6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) మహారాష్ట్ర 4) కర్ణాటక

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి

8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి

9. కింది వాటిలో సరికానిది ఏది?
1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి

10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
1) గంగా 2) కృష్ణా
3) సింధూ 4) బ్రహ్మపుత్ర

11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
2) తమిళనాడుకు తూర్పు వైపు
3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
4) ముంబైకి దక్షిణం వైపు

12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
3) కోకస్ జలమార్గం
4) సెయింట్ జార్జెస్ జలమార్గం

13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
1) అండమాన్ 2) నికోబార్
3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ

14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
1) ఎలిఫెంటా 2) నికోబార్
3) రామేశ్వరం 4) సాల్సెట్టి

15. కింది వాటిలో సరైంది ఏది?
1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ

16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
1) భారత్, పాకిస్తాన్
2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, మయన్మార్

17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
1) నర్మద 2) తపతి
3) కృష్ణా 4) ఇంద్రావతి

18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) పైకారా జలపాతం – కావేరి నది
2) కుంతాల జలపాతం – కడెం నది
3) డుడుమా జలపాతం – వంశధార నది
4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది

19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
1) మహానది 2) కావేరి
3) కృష్ణా 4) నర్మద

20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
జలపాతం నదులు
i) జోగ్ a) సువర్ణరేఖ
ii) యెన్నా b) కావేరి
iii) శివసముద్రం c) కృష్ణా
iv) హుండ్రు d) శరావతి
1) i-d, ii-a, iii-b, iv-c
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-b, ii-a, iii-d, iv-c

21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మధ్యప్రదేశ్ 2) బిహార్
3) జార్ఖండ్ 4) కర్ణాటక

22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
3) జొరసొప్పా – కర్ణాటక
4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్

23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) మహారాష్ట్ర

24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్
2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
4) కర్ణాటక

25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) మహారాష్ట్ర 4) కేరళ

26. కింది వాటిలో సరికానిది ఏది?
1) మెరీనా బీచ్ – తమిళనాడు
2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్

27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
i) అర్జున a) కేరళ
ii) చెరాయ్ b) గోవా
iii) శంకరపూర్ c) గుజరాత్
iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-d, ii-a, iii-b, iv-c
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-b, ii-a, iii-d, iv-c

28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
1) తమిళనాడు 2) గోవా
3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక

29. 'జుహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) అండమాన్ దీవులు
2) నికోబార్ దీవులు
3) లక్షదీవులు 4) మాల్దీవులు

31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
1) గంగా డెల్టా 2) లక్షదీవులు
3) అండమాన్ దీవులు
4) ముంబైకి దక్షిణంగా

32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
1) తమిళనాడు 2) కేరళ
3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్

33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
3) కమొటా దీవి 4) కచ్చల్ దీవులు

34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
3) మలబార్ తీరం
4) కోరమాండల్ తీరం

35. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కెనరాతీరం – కర్ణాటక
2) మలబార్ తీరం – కేరళ
3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్

36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) గోవా 4) తమిళనాడు

37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
3) తమిళనాడు 4) పుదుచ్చేరి

38. కింది వాటిలో సరైన జత ఏది?
1) కళింగ తీరం – ఒడిశా
2) కోరమాండల్ తీరం – తమిళనాడు
3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు

40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
1) 8 2) 9 3) 10 4) 11

41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) గుజరాత్

42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
1) కర్ణాటక 2) కేరళ
3) గోవా 4) పశ్చిమ బెంగాల్

43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ

44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఒడిశా 2) తమిళనాడు
3) కేరళ 4) గోవా

45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
3) జైపూర్ 4) అజ్మీర్

46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
1) సాంబర్ 2) దాల్
3) లూనార్ 4) ఊలార్

47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
1) సాంబార్ 2) చిలకా
3) పులికాట్ 4) పుష్కర్

48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
1) రాస్ 2) సుహేళి
3) పిట్లీ 4) మినికాయ్

49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
1) భారత్, మయన్మార్
2) భారత్, మాల్దీవులు
3) భారత్, బంగ్లాదేశ్
4) భారత్, శ్రీలంక

50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
1) 12 నాటికల్ మైళ్లు
2) 120 నాటికల్ మైళ్లు
3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.

51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మాలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
1) ఉత్తర అండమాన్ దీవులు
2) లిటిల్ అండమాన్ దీవులు
3) గ్రేట్ నికోబార్ దీవులు
4) లక్షదీవులు

52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
1) ఉత్తర అండమాన్
2) మధ్య అండమాన్
3) దక్షిణ అండమాన్
4) కార్ నికోబార్

53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
3) దక్షిణ అండమాన్
4) మధ్య అండమాన్

54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

IBPS RRB Special
Quantitative Aptitude

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
$= 63 + 98 = 161$ ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
$\therefore$Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
$\therefore 50\% \Rightarrow 141$
$\therefore 100\% \Rightarrow 141 \times 2 = 282$ ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x - 1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ —— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25 + 10) - (13 + 10)}{(25 + 10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$ Or, $? = 24067 - 7456 = 16611$ ***Ans: c***

19. $345 + ? = 2.3 + 2.6 + 475.2$
$? = 135.1$ ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్-కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్-రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్-రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్-రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్-రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





సంగారెడ్డి | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మియాపూర్ 9వ మెట్రోపాలిటన్ న్యాయమూర్తి దుర్గా ప్రసాద్



సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థిని నృత్యం



మాట్లాడుతున్న న్యాయమూర్తి దుర్గాప్రసాద్

కొండాపూర్(సంగారెడ్డి): మనిషి పుట్టిన తరువాత జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలని మియాపూర్ 9వ మెట్రోపాలిటన్ న్యాయమూర్తి దుర్గా ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. ఆదివారం సంగారెడ్డిలోని ఓడీఎఫ్ కాలనీలో గల రాయల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాల్లో అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేస్తున్న వీరులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.విద్యార్థులు ఇష్టంగా చదువుతూ తనకు నచ్చిన రంగాలను ఎంచుకొని విజయం సాధించాలన్నారు. జీవితంలో అత్యున్నత స్థానాలను అధిరోహించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. డీఈఈ కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు క ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఫలితాలను సాధించాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ కృపానిధి ఫరీడా మాట్లాడుతూ సమాజంలో మార్పునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హత్నూర ఎంపీడీఓ ప్రమీల, మానవ హక్కుల సంఘం సభ్యులు అన్వర్అలీ, యామిని,కళాశాల ప్రతినిధులు తేజస్విని, అధ్యాపకులు చండీశ్వర్, కొండయ్య, పరుశురాములు, సతీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేపు 'రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ సంగారెడ్డి'

కొండాపూర్(సంగారెడ్డి): ఈ నెల 29న ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 'రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ సంగారెడ్డి ' నిర్వహిస్తున్నారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రన్ ను రాజీవ్ పార్క్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శాస్త్రీ, సంగారెడ్డి డీఎస్పీ తిరుపతన్న పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ జావెద్ అలీ మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టిన ఘనత ధ్యాన్‌చంద్ కే దక్కుతుందన్నారు. ఆయన పుట్టిన రోజున జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం హర్షించ దగ్గ విషయం అని తెలిపారు. యువత డ్రగ్స్ కు బానిసైై జీవితాలు పాడు చేసుకోకుండా ఓ మెసేజ్ ఇవ్వడానికే 'రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ సంగారెడ్డి' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం చైర్మన్ శేఖర్, కో కన్వీనర్ హరికిషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశం, వాకర్స్ అసోసియేషన్ కన్వీనర్ ఎక్బాల్ పాల్గొన్నారు.

నేడు గ్రీవెన్స్

కొండాపూర్(సంగారెడ్డి): జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అందిస్తున్న సేవల్లో లోపం, ఆలస్యం తదితర అంశాలపై సోమవారం నిర్వహించే ప్రజా విజ్ఞప్తుల దినంలో నేరుగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. ఉదయం 10–30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్‌తో పాటు జేసీ, డీఆర్ఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తారు.

నేడు డయల్ యువర్ ఎస్పీ

కొండాపూర్(సంగారెడ్డి): జిల్లాలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం, అనంతరం రెండు గంటల వరకు ప్రజా విజ్ఞప్తుల దినాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ ఎస్పీ కోసం 9440901824 నెంబర్‌కు నేరుగా ఫిర్యాదు చేసి ఎస్పీ ద్వారా మాట్లాడి సమస్యను తెలియజేయవచ్చు.

ఉప్పొంగిన నల్లవాగు

- 1493.30అడుగుల మేర నిండిన నీరు
- 302 క్యూసెక్కుల నీటితో ఉప్పొంగుతున్న అలుగు
- ప్రాజెక్టుకు సందర్శకుల తాకిడి
- రైతుల్లో హర్షాతిరేకాలు



అలుగు పారుతున్న నల్లవాగు నీరు

నిండుకుండలా నల్లవాగు

సిర్గాపూర్(నారాయణఖేడ్)

జిల్లా మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు అయిన నల్లవాగు ఆదివారం ఉదయం పూర్తిస్థాయిలో 1493.10 అడుగులతో నిండి 1.5ఫీట్లతో అలుగు పడి నీరు కిందికి వెళ్తోంది. శనివారం సాయంత్రం 6గంటల ప్రాంతంలో 1492.5 ఫీట్లవరకు ఉన్న నీరు రాత్రి వర్షానికి నిండి అలుగుద్వారా ఉప్పొంగుతోంది. ప్రాజెక్టు పూర్తినీటి సామర్థ్యం 746.13 ఎంసిఎఫ్‌టీలు. ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండుకుండను తలపిస్తోంది. ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో వర్షపాతం 5 మిల్లీమీటర్లుగా నమోదైంది. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 520 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో అలుగు ద్వారా 102 క్యూసెక్కులు, ఆయకట్టుకి ఎడమకాల్వ ద్వారా 30 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 90 క్యూసెక్కులు నీరు బయటికి వెళ్తున్నట్లు మొత్తంగా అవుట్‌ఫ్లో 222 క్యూసెక్కులు ఉండగా ఆదివారం సాయంత్రం 5గంటలకు వరద నీరు ఎక్కువగా చేరుతుండటంతో నీటి నిల్వ 1493.30అడుగులకి చేరి అవుట్‌ఫ్లో 422క్యూసెక్కులతో కిందికి వెళ్తున్నట్లు ప్రాజెక్టు ఏఈ సూర్యకాంత్ తెలిపారు.

సందర్శకుల తాకిడి..

ఆదివారం సెలవు దినంతో పాటు ప్రాజెక్టు పూర్తిగా నిండి జలకళను సంతరించుకోవడంతో సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రాజెక్టు నీటిని చూడటానికి పిట్లం, నారాయణఖేడ్, కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్ తదితర ప్రాంతాలు, చుట్టు గ్రామాలైన ముబారక్‌పూర్, బీబీపేట, పోచాపూర్, కడ్పల్, తడ్కల్, అంతర్గామ తదితర గ్రామాల ప్రజలు వెల్లువెత్తారు. ప్రాజెక్టు పరిసరాల్లో ఫోటోలు దిగి అక్కడి ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తూ సందడి చేశారు.

రైతుల హర్షం..

ఈ సంవత్సరం నల్లవాగు ఆయకట్టు రైతులకు మంచి రోజులు వచ్చాయని అభిప్రాయపడుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో పొదుపుగా నీటిని వాడుకుంటే వచ్చే యాసంగికి కూడా నీరు అందుతుందని, దానికి తోడు తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టు ఆధునీకరణలో భాగంగా దాదాపు 25 కోట్లతో కాలువల పునరుద్ధరణ చేపట్టనున్నట్లు ఇటీవలే ఎమ్మెల్యే ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బర్దీపూర్‌లో వైభవంగా దత్తహోమం

ఝరాసంగం(జహీరాబాద్): జిల్లాలో ఆధ్యాత్మిక క్షేత్రంగా భాసిల్లుతున్న బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమంలో దత్తహోమం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆదివారం ఆశ్రమ ఆవరణలో పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ108 వైరాగ్య శిఖమణి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, బీదర్ మాజీ ఎమ్మెల్యే రమేష్‌పాండే హాజరయ్యారు. ఆశ్రమానికి వచ్చిన వారికి వేదవిద్యార్థులు, ఆశ్రమ అర్చకులు మర్యాద పూర్వకంగా ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమంలో నిర్వహించిన పూర్ణాహుతి, గణపతిహోమం, జ్యోతిర్లింగాలకు అభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ ఆవరణలోని ధ్యానమందిరం ఆవరణలో యంత్ర ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. పూజల అనంతరం వారికి పూలమాల, శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయామాత, భావి పీఠాధిపతి డా.సిద్దేశ్వర్ స్వామి, మహీంద్రా ప్రతినిధి ప్రకాశ్ కల్బాగ్ నాయకులు మల్లికార్జున్‌పాటిల్, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశం వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

హాజరైన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి



పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పీఠాధిపతి

ఉద్యాన పంటలను ప్రోత్సహించాలి

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ప్రదర్శనను తిలకిస్తున్న భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ఉద్యాన పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఆదివారం తెలంగాణ ఉద్యాన మహోత్సవం 2017కు వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సైతం హాజరయ్యారు.

దివ్యాంగులపై వివక్ష వద్దు

- ఐదుశాతం రిజర్వేషన్‌లు కల్పించాలి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



బహిరంగ సభలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

సంగారెడ్డి రూరల్: విద్యా, ఉద్యోగాల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, వికలాంగుల పెన్షన్‌ల పెంపుదల కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేపడతామని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. సంగారెడ్డిజిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు జరగనున్న ఎన్పీఆర్డీ రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఆదివారం ప్రారంభమయ్యాయి. పోతిరెడ్డిపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ 98శాతం వికలాంగులు పేద కుటుంబాల నుంచే రావడాన్ని గమనించాలని సూచించారు. పేదలందరికీ మెరుగైన వైద్యసదుపాయాలు, పౌష్టికాహారం అందుబాటులో ఉన్నప్పుడు వికలాంగులు ఉండరని స్పష్టం చేశారు. దేశంలో రెండు కోట్ల 50 లక్షలు కాగా రాష్ట్రంలో 10.50 లక్షల మంది వికలాంగులు ఉన్నారన్నారు. కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు ఆత్మహత్యలు పెరిగాయని తెలిపారు. పాలకుల విధానం వల్ల దేశం పేదరికంలో కూరుకుపోయిందని, ఇప్పటికి 40శాతం జనాభాకు కనీసం అక్షరజ్ఞానం, విద్య, వైద్యం అందుబాటులో లేవన్నారు. వికలాంగులకు పెన్షన్‌లను పెంచేందుకు సీఎం ఆలోచించడం లేదని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పేదలభూములను లాక్కొంటున్నారని,2013 భూ సేకరణచట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యలపై వికలాంగులు నిర్వహిస్తున్న పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఎన్పీఆర్డీ ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ వికలాంగులను అవమానించే విధంగా మాట్లాడిన, దాడులు, లైంగిక వేధింపులకు గురి చేసినా ఆర్పీడీ యాక్టు 2016 క్రిమినల్ కేసు పెట్టేందుకు ఉపయోగిస్తుందన్నారు. గ్రామ పంచాయతీనిధుల్లో 5శాతం వికలాంగుల కోసం ఖర్చు చేయాలని సంక్షేమపథకాల్లోని ఆర్థిక సహాయాన్ని 25శాతం అధికంగా అందించాలని డిమాండ్ చేశారు. ఎన్పీఆర్డీ రాష్ట్రఅధ్యక్షుడు గొరెంకల నర్సింలు మాట్లాడుతూ గతంలో 40శాతం వైకల్యం ఉంటే సంక్షేమ పథకాలు అందుకోవచ్చని నిబంధనలు ఉండగా కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 50శాతానికి పెంచారని విమర్శించారు. వికలాంగులకు ఎలాంటి షూరిటీ లేకుండా 90శాతం సబ్సిడీతో 5 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మాణిక్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య, తదితరులుపాల్గొన్నారు.



గణపయ్య.. పూజలందుకోవయ్య



జహీరాబాద్‌టౌన్: బీజేపీ నాయకుల పూజలు





జహీరాబాద్: శ్రీరాం మహెలాలో డీఎస్పీ రవి, కాంగ్రెస్ నాయకులు, ఎన్‌జీఓ కాలనీలో..



న్యాల్‌కల్‌లో..



ఝరాసంగం: కొలువు దీరిన భారీ వినాయకుడు

నియోజకవర్గంలోని పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా వాడవాడలా వినాయక నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా పట్టణ ప్రాంతాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తుండగా ప్రముఖులు పాల్గొనడంతో మండపాల్లో సందడి వాతావరణం చోటు చేసుకుంటోంది. జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్ కోహీర్ తదితర మండలాల్లో మండపాలవద్ద ఆదివారం రాత్రిపూట భజనలు , భక్తి పాటలతో సందడిగా మారింది.



ఝరాసంగం: పూజల్లో పాల్గొన్న చిన్నారులు



ఝరాసంగం: దళితవాడలో..



జహీరాబాద్: బాగారెడ్డి నగర్‌లో..

రహదారికి గండి.. వెళ్లేదెలా?



జహీరాబాద్ పట్టణంలోని చెన్నారెడ్డినగర్ కాలనీలో రహదారికి గండి పడి రాక పోకలకు వీలు లేకుండా మారింది. ఈ సమస్యను ఎవరూ పట్టించుకోక పోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించి ఇబ్బందులు దూరం చేయాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

న్యూస్ బాక్స్

వివాదం లేని ప్రాంతంలోనే ఇళ్లు నిర్మించాలి

జహీరాబాద్: స్థల వివాదం లేని ప్రాంతాన్ని ఎంపిక చేసి డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించాలని నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి వై.నరోత్తం కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు గాను ఐడీఎస్ఎంటీ స్థలాన్ని ఎంపిక చేయడం సరైంది కాదన్నారు. సదరు స్థలం వివాదంలో ఉన్నందున మరో ప్రాంతంలో నిర్మించినట్లయితే లబ్ధిదారులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పట్టణంలో అనేక ప్రభుత్వ స్థలాలు ఉన్నాయన్నారు. పలు స్థలాలు అక్రమార్కులు కబ్జాలు చేసుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అలాంటి స్థలాల్లో డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సూచించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వివాదం లేని స్థలాన్ని ఎంపిక చేసి పేదలకు ఇళ్లు దక్కేలా చూడాలని ఆయన కోరారు.

ప్రభుత్వ స్థలంలో ఇళ్లు కట్టిస్తే తప్పేంటి?

జహీరాబాద్ టౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కట్టిస్తోందని, ఇందులో భాగంగా పట్టణంలో కూడా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని టీఆర్ఎస్ నాయకుడు, కౌన్సిలర్ రాములు నేత పేర్కొన్నారు. పట్టణంలో హౌసింగ్‌బోర్డు కాలనీ పక్కన గల ప్రభుత్వ భూమి ఉండగా ఇందులో డబుల్‌బెడ్రూం ఇళ్లను కట్టించాలని అధికారులు నిర్ణయించారన్నారు. ఇది వివాదాస్పదమైన స్థలమని కొందరు పేర్కొడం తగదన్నారు. పేదల ఇళ్ల కోసం కేటాయించిన స్థలంలో పేదల ఇళ్లను కట్టడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు.

సర్పంచ్‌పై పోలీసులకు ఫిర్యాదు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని బసంత్‌పూర్ సర్పంచ్ పాండురంగారెడ్డిపై ఆదే గ్రామానికి చెందిన ఒక సామాజిక వర్గానికి చెందిన పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా గ్రామసభ నిర్వహించడంతో పాటు తమ వర్గాన్ని కించపరుస్తూ దురుసుగా ప్రవర్తించారన్నారని వారు దరఖాస్తులో పేర్కొన్నారు. గ్రామానికి మంజూరైన శ్మశానవాటిక ఎంపిక విషయంలో అభిప్రాయభేదాలు తలెత్తాయి. దరఖాస్తు చేసిన వారిలో రమేష్, రవీందర్, ప్రేమలమ్మ తదితరులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

డబుల్ బెడ్రూంలకు దరఖాస్తుల స్వీకరణ



దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది

జహీరాబాద్ టౌన్: అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను కట్టిస్తామని అధికారులు పేర్కొనడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. పట్టణంలోని శాంతినగర్ 11వ వార్డులో మున్సిపల్ సిబ్బంది దరఖాస్తులను సేకరిస్తుండడంతో వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక హనుమాన్ మందిరం వద్ద స్థానిక కౌన్సిలర్ రాములు నేతతో కలసి మున్సిపల్ సిబ్బంది దరఖాస్తులను స్వీకరించారు. మహిళలు, పురుషులు వేర్వేరు క్యూలలో నిల్చొని దరఖాస్తులను అందజేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను కట్టిస్తామని అధికారులు చెప్పడంతో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి.

లోకల్ వాయిస్

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి



ఝరాసంగం రూరల్(జహీరాబాద్) మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లేక విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. జహీరాబాద్ నియోజవర్గంలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఝరాసంగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక 10 పాసైన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లలేక మధ్యలోనే చదువులు మానేస్తున్నారు. ఝరాసంగంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ఎంతో లాభం చేకూరుతుంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేలా చూడాలి.

– దత్తు, ఝరాసంగం

వెండితెర



లై: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
అర్జున్‌రెడ్డి: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
జయ జానకి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

మిఠాయి కోసం..



జహీరాబాద్ పట్టణంలో పదుల సంఖ్యలో ఆవులు సంచరిస్తుంటాయి. పచ్చిగడ్డి లభించకపోవడంతో ఏది దొరికితే అది తింటున్నాయి. సుభాష్‌గంజ్‌లో వ్యాపారులు గింజలు పెడుతుంటారు. తహసీల్దార్ రోడ్డులో గల ఓ స్వీటు షాపు నిర్వాహకులు ఆవులకు స్వీటు తినిపించడం అలవాటు చేశారు. దీంతో ప్రతి రోజూ కొన్ని ఆవులు స్వీటు దుకాణానికి తప్పకుండా వస్తాయి. స్వీటు ఇచ్చే వరకు అక్కడే ఓపికగా వేచిఉంటాయి. జిలేబీ, లడ్డూ ఏ స్వీటు తినిపించినా వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోతాయి.

–జహీరాబాద్ టౌన్

Zone Guide

నేడు బసంత్‌పూర్‌కు మంత్రి పోచారం రాక



ప్రారంభోత్సవానికి సిద్ధమైన వసతిగృహం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోనిబసంత్‌పూర్–మామిడ్గి గ్రామ శివారులో గల ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహం భవనాలను ప్రారంభించేందుకు సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి బసంత్‌పూర్‌కు రానున్నారు. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో బసంత్‌పూర్‌కు రానున్నమంత్రి అక్కడ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రూ.1.60కోట్లతో నిర్మించిన బాలురు, బాలికల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహ భవనాలను ప్రారంభిస్తారని వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమాల్లో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డితోపాటు వ్యవసాయ పాలిటెక్నిక్ ఉప కులపతి ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్ మీనాకుమారి, ఎమ్మెల్యే గీతారెడ్డి, ఎమ్మెల్సీ ఫరీదోద్దీన్ పాల్గొంటారు.

ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలి : డీఎస్పీ

జహీరాబాద్ టౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలని డీఎస్పీ నల్లమల రవి పేర్కొన్నారు. పట్టణంలోని మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ రవి మాట్లాడుతూ చదువులో పోటీతత్వం విపరీతంగా పెరిగిందన్నారు. అందుకని ప్రణాళిక బద్ధంగా చదవాలని ఆయన సూచించారు. వక్త భానుప్రకాష్ మాట్లాడుతూ విద్యతో పాటు మానవతా విలువలను పెంచుకోవాలన్నారు. దేశ సంస్కృతి ఎంతో గొప్పదని, ఎట్టి పరిస్థితిలోనూ విస్మరించరాదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథ్ స్వామి, డైరెక్టర్లు డాక్టర్ చంద్రశేఖర్, మారుతీరావు, అధ్యాపకులు శంకర్‌రావు, నారాయణరెడ్డి, భాస్కర్, వినయ్, గోపాల్, రాములు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల నృతాలు ఆకట్టుకున్నాయి, ఆట పాటలతో ఆదరగొట్టారు.

ఆర్యనగర్‌లో ముగ్గుల పోటీలు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని ఆర్యనగర్ కాలనీలో శివాజీ సేన గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఆర్యనగర్ ప్రధాన వీధిలో అందమైన రంగు రంగుల ముగ్గులను వేశారు. ఆనంతరం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యాల లావణ్యచందు, కౌన్సిలర్ ప్రయాంక, కాంగ్రెస్ పార్టీ మహిళ మోర్చ నాయకురాలు షీలారమేష్, ఆశ్వనీ కిరణ్, చందా బండారీ, అరుణ, కొండబాయిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

ముగిసిన శ్రావణ ఉత్సవాలు

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలోని మార్కండేశ్వర ఆలయంలో శ్రావణ మాస ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో భాగంగా పురుషులు, మహిళలు భజనలు నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు భజన కార్యక్రమాలు కొనసాగాయి. ముగింపు ఉత్సవాల్లో పద్మశాలి సంఘం సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

మెరుగైన సేవలను అందించాలి : ఎమ్మెల్సీ



డయేరియా బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్

కోహీర్(జహీరాబాద్): డయేరియా బారినపడి పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురైన మండలంలోని సిద్దాపూర్ తండాను ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ ఆదివారం మధ్యాహ్నం సందర్శించారు. తండాలో నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. తాగునీటి సరఫరా పైపులైన్ లీకేజీలను అరికట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందిని ఆదేశించారు. తాగునీటి పథకాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడారు. శిబిరంలో అందుబాటులో ఉన్న మందుల గురించి వాకబు చేశారు. తండావాసులు పూర్తిగా కోలుకునేంత వరకు వైద్య శిబిరం కొనసాగించాలని కోరారు. డయేరియా బాధిత కుటుంబాలతో మాట్లాడి వారిలో పూర్తి భరోసాను కల్పించారు.

కుదుటపడ్డ సిద్దాపూర్

గత మూడు రోజులుగా డయేరియాతో అతలాకుతలం అయిన మండలంలోని సిద్దాపూర్ తండాలో ఆదివారం పరిస్థితి కుదుటపడింది. శనివారం రాత్రి నుంచి కొత్తగా ఎవరూ డయేరియా బారిన పడలేదు. ఆయినా తండావాసుల్లో భయాందోళనను తొలగించడానికి ఇంకా వైద్య శిబిరం కొనసాగిస్తున్నారు. తాగునీరు కలుషితమై డయేరియా బారిన పటినట్లు నిర్ధారణకు వచ్చిన అధికారులు తండాకు ట్యాంకరు ద్వారా నీరందిస్తున్నారు. అయితే ట్యాంకరు ద్వారా అందిస్తున్న నీరు సైతం ఎర్రగా ఉందని తండావాసులు తెలిపారు. ఆదివారం సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మండల వైద్యాధికారి శ్రీధర్ తండాను సందర్శించారు. వైద్యశిబిరంతో సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బందితో, తండావాసులతో మాట్లాడారు.

గార్డన్ అందించిన సేవలు ఎనలేనివి: జైపాల్‌రెడ్డి



విజేత జట్టుకు కప్‌ను అందజేస్తున్న జైపాల్‌రెడ్డి

జహీరాబాద్: జహీరాబాద్ ప్రాంతానికి గార్డన్‌దొర అందించిన సేవలు ఎనలేనివని బాగారెడ్డి ట్రస్ట్ చైర్మన్, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎం.జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని ఎంఆర్‌హెచ్‌ఎస్ గ్రౌండ్‌లో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రెవరెండ్ జీబీ గార్డన్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా వైఎంసీఏ ఆధ్వర్యంలో పలు క్రీడా పోటీలను నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. గార్డన్ అందించిన సేవలను గుర్తు చేసుకునేందుకు గాను ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఫుట్‌బాల్ క్రీడా పోటీల్లో బీదర్, సంగారెడ్డి, సదాశివపేట, వికారాబాద్‌లతో పాటు జహీరాబాద్‌కు చెందిన పలు జట్లు పాల్గొన్నాయి. రెండు రోజుల పాటు జరిగిన పోటీల్లో ఫుట్‌బాల్ ఫైనల్ పోటీలో బీదర్ జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు రూ.7,500 నగదు పారితోషికం, కప్‌ను అందజేశారు. రన్నర్‌గా నిలిచిన మెథడిస్ట్ గార్డెన్ క్లబ్ జట్టుకు రూ.5వేల నగదు, కప్‌ను అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్‌లో దిగ్వాల్ జట్టు విజయం సాధించింది. వాలీబాల్ టోర్నమెంట్‌లో గార్డన్ క్లబ్ 'ఎ' జట్టు విజయం సాధించింది. ఆయా టోర్నమెంట్లలో గెలుపొందిన జట్లకు, రన్నర్ జట్లకు నగదు పారితోషికం, కప్‌లను అందజేశారు. కార్యక్రమంలో వైఎంసీఏ అధ్యక్షుడు సెరిన్ జాన్, కార్యదర్శి అనంత్‌నవీన్‌కుమార్, బాగారెడ్డి ట్రస్ట్ నాయకులు బుచ్చిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, జి.భాస్కర్, క్రైస్తవ నాయకులు డీఎస్ సంజీవ్‌రావు, సునీల్, వై.రవి, రమేష్, అబ్లిక్, సందీప్‌జాన్, సంపత్‌కుమార్, ప్రమోద్‌కుమార్, జార్జపాల్, నవనీత్, అమిత్‌కుమార్, వినయ్‌పాల్, ప్రసాద్, సాలమన్, గోపాల్‌లు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీనివాస్‌రెడ్డి
అంశం: పీఏసీఎస్ సేవలు
పీఏసీఎస్, మాచిరెడ్డిపల్లి



సాక్షి: మాచిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఎన్ని గ్రామాలున్నాయి? ఎంత మంది సభ్యులు?

చైర్మన్: మాచిరెడ్డిపల్లి పీఏసీఎస్‌లో మాచిరెడ్డిపల్లి, సజ్జాపూర్, బడంపేట. గొడిగార్‌పల్లి, మనియార్‌పల్లి ఐదు గ్రామాలు, 2340 మంది సభ్యులు ఉన్నారు.

సాక్షి: మీరు ఎప్పటి నుంచి చైర్మన్‌గా ఉన్నారు.

చైర్మన్: నేను 1995 నుంచి చైర్మెన్‌గా ఉన్నాను. రెండు సార్లు డైరెక్టరుగా, మరో రెండుసార్లు చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాను.

సాక్షి: మీ సొసైటీలో ఎంత మందికి రుణమాఫీ జరిగింది?

చైర్మన్: మాచిరెడ్డిపల్లి సొసైటీలో మొత్తం 418 మంది రైతులకుగాను రూ. 1,81,35,980లు రుణమాఫీ అయ్యింది.

సాక్షి: ఈసారి ఎంత మంది రైతులకు ఎంత రుణం ఇప్పించారు?

చైర్మన్: సొసైటీ ద్వారా 540 మంది రైతులకు రూ.1.98 లక్షల రుణం ఇప్పించాము.

సాక్షి: విత్తనాలు, ఎరువుల సరఫరా ఎలా ఉంది?

చైర్మన్: సొసైటీ ద్వారా ఈ సంవత్సరం తెలంగాణ సీడ్ కార్పొరేషన్, హాకా ద్వారా 20 టన్నుల సోయాబీన్, 40 టన్నుల శనగలు, 40 టన్నుల డీఏపీ, 50 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశాము.

సాక్షి: సొసైటీ ద్వారా ఇంకేం ఇప్పించారు?

చైర్మన్: సొసైటీ ద్వారా రైతులకు మూడు మేకల యూనిట్లు, 5 మోటారుసైకిళ్లు, ఒక మినీ ట్రాక్టర్ ఇప్పించాము.

సాక్షి: సొసైటీ భవన నిర్మాణం ఎలా జరిగింది?

చైర్మన్: మాచిరెడ్డిపల్లి సొసైటీ భవన నిర్మాణానికి అవసరమగు స్థలాన్ని ఉచితంగా సేకరించి రూ. 4.95 లక్షలతో సొంత భవనాన్ని సమకూర్చుకొన్నాము.

సాక్షి: సొసైటీలో రికవరీ ఎలా ఉంది?

చైర్మన్: మాచిరెడ్డిపల్లి సొసైటీ రికవరీ మొదటి నుంచి బాగానే ఉంది. జహీరాబాద్ డివిజన్‌లో మొదటి స్థానంలో ఉంది. నాబార్డ్ సంస్థ సొసైటీకి అవార్డును ప్రకటించింది.

సాక్షి: సొసైటీ సేవలు మెరుగునకు తీసుకుంటున్న చర్యలేంటి?

చైర్మన్: సత్వర ఆధునిక సేవలు అందించడానికి ఇంటలెక్ట్ సంస్థ సహకారంతో కంప్యూటరీకరణ చేస్తున్నాం. రైతులు తమ ఉత్పత్తులను దాచుకోవడానికి వీలుగా గొడిగార్‌పల్లి, బడంపేట గ్రామాల్లో ఆధునిక వ్యవసాయ గిడ్డంగులను నిర్మిస్తాం.

– కోహీర్(జహీరాబాద్)





మండల కేంద్రమైన వట్‌పల్లిలో కుక్కలు రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై వెళ్తున్న వాహనదారులను వెంబడిస్తుండడంతో ఎప్పుడు ఎవరిని కరుస్తాయోనని భయపడుతున్నారు. అధికారలు స్పందించి కుక్కల బెడద లేకుండా చూడాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

వర్షంతో రైతుల హర్షం

- ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలు
- దిగుబడిపై పెరుగుతున్న ఆశలు

జోగిపేట (అందోల్) :

మండలంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌లో డాకూర్, బ్రాహ్మణపల్లి, అక్సాన్‌పల్లి, నేరడిగుంట, కన్‌సాన్‌పల్లి, రాంసాన్‌పల్లి, ఎర్రారం, అల్మాయిపేట, చందంపేట, గ్రామాలల్లో పత్తి పంటలు బాగా పండిస్తున్నారు. యాసంగి సీజన్‌లో పత్తి పంటకు క్వింటల్‌కు రూ.4500 ప్రభుత్వం కనీస మద్దతు ధర అందించింది. పంట వేసిన మొదట్లో వర్షాలు కురవకపోవడంతో ఆందోళన చెందిన రైతులు 3, 4 రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురవటంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లు విరిసింది. వర్షాలు సంతృప్తికరంగా కురవటంతో రైతులు ఎరువులను చల్లుకుంటున్నారు.



కాయ దశలో ఉన్న పత్తిపంట

పత్తి పంట బాగానే..



ఇటీవల కురుస్తున్న వర్షాలతో పత్తి పంట బాగా ఎదుగుతోంది. మొదట్లో వర్షాలు కురుస్తాయో లేదో అని ఆందోళన చెందాం. ప్రస్తుతం కాయలు కాచే దశలో ఉంది. బాగానే దిగుబడి వస్తుందన్న ఆశలు కలుగుతున్నాయి. గత సంవత్సరం ప్రభుత్వం కెటాయించిన మద్దతు ధరనే ఈ సారి కూడా చెల్లిస్తారన్న ఆశతో ఉన్నాం.

–జనార్దన్ , రైతు మసాన్‌పల్లి

అధిక మోతాదులో..



మండల వ్యాప్తంగా11500 ఎకరాల్లో పత్తి, 4,730 ఎకరాల వరి పంటతో పాటు సోయాబిన్, మొక్కజొన్నతో పాటు ఇతర ఆరుతడి పంటలను కూడా పండిస్తున్నారు. ఆరుతడి పంటలకు గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు బాగా ఉపయోగపడుతాయి. పత్తి పంటకు అక్కడక్కడ క్రిమి కీటకాలు వ్యాపించినట్లుగా రైతులు సూచించారు. పంటలకు అధిక మోతాదులో ఎరువులు వాడాకూడదు.

– శ్రీలత , ఏడీఏ వ్యవసాయశాఖ

న్యూస్ బాక్స్

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు



జోగిపేట(అందోల్) : నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో అర్హులైన ఎస్సీ, ఎస్టీలందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి ఏ నర్సింలు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జోగిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో మంది దళితులకు సొంత ఇళ్లు లేక ఇప్పుడు కూడా గుడిసెల్లో నివాసం ఉంటున్నారన్నారు. నియోజక వర్గంలో అర్హులను అధికారుల ద్వారా పారదర్శకంగా గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ సీపీఐ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు సుధాకర్, సంజీవులు, అర్జున్‌లు పాల్గొన్నారు.

జాగృతిలో చేరిన ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు



జాగృతిలో చేరిన ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు

జోగిపేట (అందోల్) : కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు ఆదివారం టీఆర్‌ఎస్ అనుబంధ సంస్థ జాగృతిలో చేరారు. మండలంలోని ఎస్‌యూఐ కార్యకర్తలు, ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి భారీ బైక్ ర్యాలీగా ప్రభుత్వ అతిథి గృహంకు బయలుదేరారు. అక్కడ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, అల్లాదుర్గం మండల ఎంపీపీ ఉపాధ్యక్షుడు భిక్షపతి ఆధ్వర్యంలో సుమారు వంద మంది ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బంగారు తెలంగాణ కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని, విద్యార్థుల కోసం ఎన్నో పథకలను ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి అభినందనీయుడన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ డీబీ నాగభూషణం, చాపల వెంకటేశం, నరేష్ ఇతర నాయకులు ఉన్నారు.

మునిపల్లిలో చిరు జల్లులు

మునిపల్లి(అందోల్): మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం చిరు జల్లులు కురిసాయి. దీంతో జీవాల పెంపకం దారులు ఇబ్బంది పడ్డారు. కాగా పెసరి పంట చేతికొచ్చే సమయంలో వర్షం పడడంతో పంట పాడవుతందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

లోకల్ వాయిస్

మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయాలి



అందోల్ మండలం రాంసానిపల్లిలో మురికి కాలువలపై మ్యాన్‌హోల్‌లు ఏర్పాటు చేయాలి. పైప్ లైన్ వేసి వదిలేయడం వల్ల చెత్త అందులో ఇరుక్కు పోయి భవిష్యత్తులో మురికి నీరు నేరుగా ప్రవహించేందుకు అడ్డంకులు ఏర్పడతాయి. ప్రభుత్వం గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలి. వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మించకపోవడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

– సురముని, రాంసానిపల్లి

పంచాయతీ పనుల్లో బాలకార్మికులు



పారిశుద్ధ్య పనులు చేస్తున్న బాల కార్మికులు

పుల్‌కల్(అందోల్): బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కార్మిక శాఖతో పాటు బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు, పోలీసు, రెవెన్యూ అధికారుల బృందంతో చర్యలు చేపడుతుంటే ఇక్కడ మాత్రం పంచాయతీ పనులనే బాల కార్మికులతో చేయిస్తున్నారు. పుల్‌కల్ గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్‌గా నియమించుకోనందున వార వారం జరిగే సంత రోజునాటి చెత్తను తొలగించేందుకు బాల కార్మికులను పనిలో తీసుకుని చేయిస్తున్నారు. అధికారలు దీన్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

మన అందోల్
సాక్షి సంగారెడ్డి
సోమవారం | ఆగస్టు | 28 | 2017



వెండితెర



ఫిదా:
మోహన్
11.30, 2.30, 6.30, 9.30
బాహుబలి-2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)



నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో ?

జోగిపేట పట్టణంలో వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయ భవన నిర్మాణ పనులు ఐదేళ్లుగా అసంపూర్తిగానే ఉన్నాయి. నిధుల కొరతతో ఇప్పటి వరకు పూర్తి కాలేదు. అసౌకర్యంగా ఉన్న మండల వ్యవసాయశాఖ కార్యాలయంలోనే ఇంకా కొనసాగుతోంది. వ్యవసాయశాఖ మంత్రి ఈ భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

-జోగిపేట(అందోల్)

ఖరీఫ్‌లోనే పెట్టుబడులివ్వాలి



సంజీవరావు

జోగిపేట(అందోల్) : రాష్ట్ర ప్రభుత్వం వచ్చే సంవత్సరం నుంచి రైతులకు అందించనున్న పంట పెట్టుబడుల నగదును ఈ ఖరీఫ్ సీజన్ నుంచే అందించాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బి. సంజీవరావు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించి వేగవంతగా పూర్తయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేసిన శిల్పామోహన్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

వేతనాలు మంజూరు చేయాలి

మునిపల్లి(అందోల్): సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్లకు సుమారు 12 నెలల వేతనాలను మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రమేశ్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పెండింగ్ వేతనాలను మంజూరు చేసి అదుకోవాలని కోరారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

మునిపల్లి(అందోల్): ఆంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలతో పాటు ఇంటి దగ్గర ఉన్న పిల్లలందరికి మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కుమార్ ఆదివారం మండల ప్రజలను కోరారు. 16 గ్రామాల్లో ఆంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

ఆందోళనలో రైతులు

వట్‌పల్లి(అందోల్) : మండల కేంద్రమైన వట్‌పల్లితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు పొర్లి పంట చేలల్లో వర్షపు నీరు ఎక్కడికక్కడే నిలిచింది. పంట చేలల్లో నిలిచిన వర్షపు నీటితో పంట మొక్కల వేర్లు కుల్లిపోయి పంట దెబ్బతింటుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. నిలిచిన నీటితో పంట కుల్లి పోకుండా ఉండేందుకు ఎరువులను వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.

వైభవంగా నవరాత్రోత్సవాలు



శ్రీ జోగినాథ ఆలయం వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడు



బుదేరాలో..

జోగిపేట(అందోల్) : నియోజకవర్గంలోని అందోల్, పుల్కల్, వట్‌పల్లి, రాయికోడ్, మునిపల్లి మండలాలలో వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఐదు మండలాల్లో 500కు పైగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉదయం, సాయంత్రం వేళలో వినాయక మండపాల వద్ద చేసి భక్తిగేయాలను వినిపిస్తున్నారు. మార్కెట్‌గంజ్‌లోని పంచముఖ వీరహనుమాన్ దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెదిరె విఠల్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు.

మునిపల్లి(అందోల్): మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 90 వినాయక విగ్రహాలను భక్తులు ఏర్పాటు చేసినట్లు బుదేరా ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం వినాయక విగ్రహాలను మూడో రోజు సుమారు 18 విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నట్లు భక్తులు తెలిపారు. నిమజ్జన తంతును శాంతి యుతంగా నిర్వహించుకోవాలని మండపాల నిర్వహకులకు సూచించినట్లు పోలీసులు తెలిపారు.

పుల్‌కల్(అందోల్) : వాడ వాడల గణపయ్య నామస్మరణం చేస్తు నిత్య పూజలు అందుకుంటున్నారు. మండల పరిధిలోని గొంగ్లూర్ గొంగూలాంభ అలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు మండలంలోనే ప్రత్యేక అకర్షణగా నిలిచింది.

రాయికోడ్(అందోల్) : మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాల వద్ద భక్తుల ప్రత్యేక పూజలు చేశారు. భూంగొండేశ్వర్ కూడలి వద్ద, జంబ్గిలోని ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద ఆదివారం నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపిటీసీలు నాయకులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

జోగిపేట (అందోల్) :

సెప్టెంబర్ 10న జోగిపేట పట్టణంలో అంగన్‌వాడీల జిల్లా ప్రథమ మహాసభ నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీల జిల్లా ప్రధాన కార్యదర్శి మంగమ్మ తెలిపారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో ఈ మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వచ్చే సరకులు రేషన్ షాపుల ద్వారా అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, టీఏ, డీఏ బిల్లులను రేగ్యూలర్‌గా ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అధికారుల పర్యటన పేరుతో ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. అలాగే 10న జరిగే అంగన్‌వాడీల ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మొగులయ్య స్వాతి కార్యకర్తలు విజయ, శేకమ్మ, పుష్పలతో పాటు పలువురు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంగమ్మ

Zone Guide

నేడు సంగుపేటకు మంత్రుల రాక

జోగిపేట(అందోల్) : అందోల్ మండలం సంగుపేట గ్రామం వద్ద నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణాన్ని సోమవారం సాయంత్రం 4 గంటలకు వ్యవసాయ శాఖా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖా మంత్రి టి.హరీశ్‌రావు, ఎమ్మెల్యే బాబూమోహన్‌లు ప్రారంభించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ డీబీ నాగభూషణం, మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మికాంతరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే బాబూమోహన్ సోమవారం ఉదయం 10.30 గంటలకు పుల్కల్ మండలం సింగూరులో జరిగే బ్రహ్మర్షి పత్రిజీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధ్యాన యజ్ఞం కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలిపారు.

ప్రజావాణి నేడు

వట్‌పల్లి(అందోల్) : నేడు తహసీల్దారు కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారని తహసీల్దారు స్వామి తెలిపారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా సంబంధిత అధికారుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

నేడు తాటిపల్లిలో రెవెన్యూ సదస్సు

మునిపల్లి(అందోల్): మండలంలోని తాటిపల్లి గ్రామంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులతో పాటు వీఆర్వోలు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారని తహసీల్దార్ పద్మావతి అదివారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. పట్టాపాస్‌బుక్‌లో ఉన్న సర్వే నంబర్లు, పూర్తి వివరాలతో పాటు ఆధార్, బ్యాంకు అకౌంట్, పోన్ నంబర్, లబ్ధిదారులు తప్పని సరిగా అందించి సర్వే ఫాంలో సంతకాలు పెట్టాలని కోరారు.

ఇంటర్వ్యూ



పరమేశ్వర్‌గౌడ్
అంశం: పారిశుద్ధ్యం
పంచాయతీ కార్యదర్శి, గొర్రెకల్

సాక్షి : గొర్రెకల్ పంచాయతీలో పారిశుద్ధ్యంపై తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

కార్యదర్శి : ఈ పంచాయతీ పెద్దది కావడంతో పారిశుధ్యం పనులు ఎక్కువగా చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న సిబ్బందికి తోడుగా అదనంగా కూలీలను పెట్టి సైడు కాల్వల్లో మురికి నీరు, చెత్త తొలగింపు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి : వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు ఏవి?

కార్యదర్శి : గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నాం. మురికి కాల్వల్లోని చెత్త తొలిగించి ఆయిల్‌బాల్స్ వేస్తున్నాం.

సాక్షి : శుద్ధిచేసిన తాగునీటిని అందించేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

కార్యదర్శి : గ్రామంలోని తాగునీటి పథకం, పలు వీధుల్లోని పంపు సెట్లలో క్లోరినేషన్ చేయిస్తున్నాం.

సాక్షి : పంచాయతీలో సిబ్బంది కొరత ఉందా?

కార్యదర్శి : రెగ్యూలర్ సిబ్బంది లేకపోవడం వల్ల కొంత ఇబ్బందిగా ఉంది. అయినప్పటికీ తాత్కాలిక సిబ్బందితో పనులు నడిపిస్తున్నాం. ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

సాక్షి : పంచాయతీలో డంప్ యార్డు ఉందా?

కార్యదర్శి : డంప్ యార్డులు లేవు. దీనిపై ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపాం. ప్రస్తుతం చెత్తను గ్రామాల బయటకు తరలిస్తున్నాం.

-రాయికోడ్

హలో సాక్షి..
నారాయణఖేడ్ : 90101 44464,
కల్హేర్: 9440776920,
కంగ్టి: 9949849058,
మనూరు: 9951186858
సిర్గాపూర్: 8500054745



ఇంకుడు(మురుగు) గుంత..



మండలంలోని గాజుల్‌పాడ్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద చేతిపంపు వద్ద ఇంకుడు గుంతను అసంపూర్తిగా నిర్మించడంతో అది మురుగు గుంతగా మారింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

-కంగ్టి(నారాయణఖేడ్)


వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

కలగానే కంప్యూటర్ విద్య

- ప్రభుత్వ పాఠశాలల్లో దుమ్ము పట్టిన కంప్యూటర్లు
- సాంకేతిక విద్య బోధించే వారిని నియమించని ప్రభుత్వం
- ఆందోళన చెందుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు
- విద్యాశాఖ అధికారులు స్పందించాలని వినతి



తడ్కల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో దుమ్ము పట్టిన కంప్యూటర్లు

కంగ్టి(నారాయణఖేడ్): గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి దుమ్ము పట్టింది. విద్యార్థులకు ఆసక్తి ఉన్నా కంప్యూటర్ విద్యను నేర్పించే వారు లేరు. పది ఏళ్ల క్రితం మండలంలోని కంగ్టి, తడ్కల్, వాసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిట్ సంస్థ ద్వారా 11 కంప్యూటర్‌ల చొప్పున సరఫరా చేశారు. ప్రతి పాఠశాలలో ఇద్దరు శిక్షకులకు సైతం నియమించారు. కంప్యూటర్‌లకు ప్రత్యేక గది, జనరేటర్ సౌకర్యాన్ని సైతం కల్పించారు. 2008 సంవత్సరంలో ప్రారంభించిన ఈ సాంకేతిక విద్యా విధానం 2015 వరకు సజావుగానే సాగింది. నిట్ సంస్థ అగ్రిమెంట్ పూర్తి కావడంతో కంప్యూటర్ విద్య నిర్వహణను విద్యాశాఖకు అప్పగించారు. అప్పటి నుండి ప్రభుత్వం గాని, సర్వశిక్షా అభియాన్ పథకంలో భాగంగాని శిక్షకులను నియమించిన పాపాన పోలేదు. దీంతో మండలంలోని దాదాపు 1500లకుపైగా ప్రభుత్వ విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమవుతున్నారు. మండలంలోని దామర్‌గిద్దా, గాజుల్‌పాడ్, నాగుర్(బీ), తదితర ప్రాథమికోన్నత పాఠశాలలకు విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వశిక్షా అభియాన్ పథకంలో గత ఆరు ఏళ్ల క్రితం పంపిణీ చేసిన కంప్యూటర్లు సైతం అటకెక్కి దుమ్ముపట్టాయి. ఫర్నిచర్ పత్తాలేకుండా పోయింది. పట్టించుకొనే వారు లేక కంప్యూటర్ సీపీయూలో పరికరాలు ఉన్నాయా లేకపైన లోపల పరికరాలు అన్ని మాయమై కేవలం బుర్రలే మిగిలాయా అనే అనుమానం కలుగుతొంది. ప్రొఫేసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ప్రచారం చేసిన విద్యాశాఖ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తామని ప్రకటనలు చేసింది. కానీ తర్వాత పాఠశాలల నిర్వహణను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 6 వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గతంలో పిల్లలకు కంప్యూటర్ విద్యను అందించిన ప్రభుత్వం ఇప్పుడు పూర్తిగా సాంకేతిక విద్యపై నిరాసక్తత ప్రదర్శించడంపై ఇటు విద్యార్థులు, అటు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాఠశాలలో సాంకేతిక విద్య బోధించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావెత్తలు కోరుతున్నారు.

కంప్యూటర్ పాఠాలు చెప్పాలి..



పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నా పాఠాలు చెప్పేవారు లేక మాకు సాంకేతిక విద్య అందడం లేదు. ఇతర ప్రైవేటు పాఠశాలలో చదివే మా మిత్రులకు కంప్యూటర్ విద్యను అందిస్తున్నారు. కంప్యూటర్ గురించి చెప్పే సార్‌ను నియమించాలి

-పుష్పలత, 8వ తరగతి,జెడ్పీహెచ్‌ఎస్, తడ్కల్

శిక్షకులను నియమించాం..



మండలంలోని కంగ్టి, తడ్కల్, నాగుర్(బీ) పాఠశాలల్లో సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో శిక్షకులను నియమించాం. వారితో ఇతర సబ్జెక్టుల్లో బోధన చేయిస్తున్నట్లు సమాచారం అందుతోంది. హెచ్‌ఎంలు చర్యలు తీసుకొని విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించాలి.

-మల్లేషం, మండల విద్యాధికారి, కంగ్టి

న్యూస్ బాక్స్

టీటీఎఫ్ మండలాధ్యక్షుడిగా సామెల్

నారాయణఖేడ్: టీటీఎఫ్ నారాయణఖేడ్ మండలాధ్యక్షుడిగా జి.సామెల్‌ను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సామెల్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ వచ్చినందున త్వరగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

జిల్లాస్థాయి ఖోఖో పోటీలకు గురుకులం విద్యార్థినులు

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండలంలోని సిర్గాపూర్ జెడ్పీహెచ్ ఎస్‌లో జరిగిన మండస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపిన సిర్గాపూర్‌కు చెందిన మినీ గురుకులం విద్యార్థినులు ఎల్.నాన్, ఎమ్.భూలీ, కే.దివ్య, వీ. హర్షశ్రీ, వీ. స్వరూప, ఎన్.నీలానెగ్గిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం వారు జిల్లాస్థాయి పోటీల నిమిత్తం పీఈటీ, ప్రిన్సిపాల్ చార్లెస్ ఆధ్వర్యంలో సాధన చేశారు. ఈనెల 27న సంగారెడ్డిలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థునులు జిల్లాస్థాయిలో సైతం రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.

ఐకేపీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

సిర్గాపూర్(నారాయణఖేడ్): ఆదివారం మండలంలోని పోచాపూర్‌లో పొదుపు సంఘాల మహిళలకు సర్పంచ్ రాములు, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణాగౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి మహిళలకు 500 జామ, మామిడి మొక్కలను పంపిణీ చేసినట్లు ఐకేపి సీసీ హన్మండ్లు, సిఏ శంకర్ తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు చాంద్‌పాషా, ప్రభు, పండరి, సాయిలు, అంజయ్య, రాజు, శంకర్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

అన్నదానం

నారాయణఖేడ్: నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేట్‌లోని గణేష్ మండపం వద్ద ఆదివారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం మండపం వద్ద ప్రత్యేక పూజలు సైతం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ బాధ్యులు సంతోష్, రాజేష్, అరవింద్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సాగు కాల్వల్లో పూడిక తీయాలి..



కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని దామర్‌గిద్దా కాకివాగు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండినా రైతులకు ప్రయోజనం కలగడం లేదు. కాల్వల్లో పూడిక తీసి ఆయకట్టుకు సాగునీరు అందించాలి. అధికారులు స్పందించి చివరి ఆయకట్టు వరకు నీరందేలా చర్యలు తీసుకోవాలి.

-కోటగిరి మారుతి, దామర్‌గిద్దా, కంగ్టి మండలం



వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఫిదా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

సీసీ కెమెరాల ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

నారాయణఖేడ్: పట్టణంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ కెమెరాల ఏర్పాటును డీఎస్పీ యాదగిరి రాజు ఆదివారం పరిశీలించారు. పట్టణంలోని రాజీవ్‌చౌక్, బసవేశ్వర చౌక్‌లలో 8 సీసీ కెమెరాలను ఆదివారం ఏర్పాటు చేశారు. వీటితో పాటు పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌరస్తా, శివాజీ చౌరస్తాల్లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. కల్హేర్ మండలంలోని మాసాన్‌పల్లి చౌరస్తాలో జాతీయ రహదారిపై సోమవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటికే నిజాంపేట్ వద్ద జాతీయ రహదారిపై సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తయినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నరేందర్, ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్ పాల్గొన్నారు.

వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మార్డి కొత్తకుంట తండాలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు కల్హేర్ ఎంపీపీ జమునాబాయి తెలిపారు. ఆదివారం కొత్తకుంటతండాలో మరుగుదొడ్ల నిర్మాణానికి కావాల్సిన సిమెంట్ ఇటుకలు అందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నేతలు రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని దామర్‌గిద్దా,కంగ్టి, భీంరా, తుర్కవడ్‌గాంలలో రూ. 5 లక్షల చొప్పున అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, సర్దార్ తండాలో రూ. 10 లక్షలు, చౌకన్‌పల్లిలో రూ. 25 లక్షలు, గాజుల్‌పాడ్‌లో రూ. 29 లక్షలతో వేసిన సీసీ రోడ్లతో పాటు ఘన్‌పూర్‌లో రూ. 10.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడి కేంద్రం, ఎడ్లరేగడి తండాలో రూ. 5 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాలును మంగళవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించనున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ మాధవనాయుడు తెలిపారు.



ఘనంగా.. శోభాయాత్ర..

శ్రావణ మాసం పూర్ణాహుతిని పురస్కరించుకొని నారాయణఖేడ్ పట్టణంలో ఆదివారం మహిళలు సంప్రదాయబద్ధంగా తలపై తులసి కోటలు, కళశాలతో శోభయాత్ర నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో చిన్నారులు నిర్వహించిన పుంగిడీ పూత ఆట ఆకట్టుకుంది. ఆట, పాటలతో యాత్ర ఉత్సాహంగా సాగింది.

-నారాయణఖేడ్

ప్రమాదకర గుంత పూడ్చివేత

కల్హేర్(నారాయణఖేడ్): 'ప్రమాదకరంగా గుంత' శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బల్కంచెల్క సమీపంలో సంగారెడ్డి-నాందేడ్ జాతీయ రహదారి పక్కన పైపులైన్ ఏర్పాటు కోసం తవ్వి వదిలేసిన గుంతను అధికారులు ఆదివారం పూడ్చివేశారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సాక్షి ఎఫెక్ట్..



పూడ్చి వేసిన గుంత

గణనాథుడికి ఘనంగా పూజలు



కల్హేర్: బాచేపల్లి బల్కంచెల్క తండాలో వినాయకుడికి పూజలు చేస్తున్న భవానీమాత దీక్షదారులు



కంగ్టి: జమ్గి(బీ)లో పూజలందుకుంటున్న గణనాథుడు



నారాయణఖేడ్: హిందూ వాహిణి ఆధ్వర్యంలో ఘననాథుడికి పూజలు



సిర్గాపూర్ సాయిగణేష్ మండలి ఆధ్వర్యంలో..

Zone Guide

రేపు ఖేడ్‌లో జాబ్‌మేళా

నారాయణఖేడ్: ఈనెల 29న నారాయణఖేడ్‌లోని సాయిబాబ ఫంక్షన్‌హాల్‌లో జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆదివారం తెలిపారు. టాటాకన్సల్టెన్సీ వారి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టెన్త్ ఆపై తరగతులు చదువుకున్న నిరుద్యోగ యువత జాబ్‌మేళాకు హాజరు కావాలని సూచించారు. జాబ్‌మేళాలో ఎంపికైన వారికి 45 రోజుల పాటు హైదరాబాద్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.

డిగ్రీ ఫీజు చెల్లింపునకు నేడు ఆఖరు తేదీ

నారాయణఖేడ్: డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు తప్పిన సబ్జెక్టులతోపాటు బ్యాక్‌లాగ్ సబ్జెక్టులకు సంబందించిన పరీక్ష ఫీజు ఈనెల 28వ తేదీలోగా చెల్లించాలని ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.అశోక్‌రెడ్డి తెలిపారు. రూ.200 అపరాద రుసుముతో సెప్టెంబర్ 11వరకు, రూ.500 అపరాద రుసుముతో సెపెటంబర్ 18వ తేదీవరకు ఫీజు చెల్లించవచ్చన్నారు.

ఇంటర్వ్యూ



మల్లేషం

అంశం : ఎల్ఈపీ

ఎంఈఓ, కంగ్టి



ప్రశ్న: ఎల్ఈపీ అంటే ఏమిటి?
జవాబు: లెర్నింగ్ ఎన్‌హ్యాన్స్‌మెంట్ ప్రోగ్రాం(విద్యార్థుల్లో అభ్యసనాభివృద్ధి పెంపొందించే కార్యక్రమం)
ప్రశ్న: దీని ఉద్దేశం ఏంటి?
జవాబు: విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించడం ఎల్ఈపీ ప్రధాన లక్ష్యం
ప్రశ్న: ఎన్ని రోజుల కార్యక్రమంగా కొనసాగిస్తున్నారు?
జవాబు: ఇది అన్నీ పాఠశాలలకు 60 రోజుల కార్యక్రమంగా ప్రారంభించాం. సర్వశిక్ష అభియాన్ పథకంలో భాగంగా ఆగస్టున ప్రారంభించాం.
ప్రశ్న: కనీస సామర్థ్యాలు ఎలా గుర్తిస్తారు?
జవాబు: గత నెలలో పాఠశాలలోని అన్నీ తరగతుల విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్‌ట్ నిర్వహించాం. దానిని అనుసరించి విద్యార్థులకు బోధన జరుగుతోంది. ప్రతీ 10 రోజులకు ఒక సారి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాం.
ప్రశ్న: కనీస సామర్థ్యాలు అంటే ఏంటి?
జవాబు: విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో తెలుగులో చదవడం, రాయడంతో పాటు గణితంలో చతుర్విద ప్రక్రియలు అయిన కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారం వచ్చి ఉండాలి. అదే విధంగా ఇంగ్లీష్‌లో ఎల్ఎస్ఆర్‌డబ్ల్యూలో ప్రావీణ్యం ఉండాలి. మౌఖిక ప్రశ్నలు, రాత లెక్కలు సాధించే ప్రావీణ్యం విద్యార్థుల్లో పెరగాలి.
ప్రశ్న: పిల్లల్లో అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం ఉపాధ్యాయులు ఏ విధమైన చర్యలు తీసుకొంటున్నారు?
జవాబు: ప్రతీ రోజు మద్యాహ్నం తరువాత 3 పీరియడ్లు అభ్యసనాభివృద్ధికోసం కేటాయిస్తున్నాం.
ప్రశ్న: ఏ తరగతి వారికి ఎల్ఈపీలో శిక్షణ ఇస్తున్నారు?
జవాబు: ఒకటి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఎల్ఈపీలో తగు శిక్షణ ఇస్తున్నాం.
ప్రశ్న: ఈ కార్యక్రమాన్ని ఎవరు పర్యవేక్షిస్తున్నారు?
జవాబు: సర్వశిక్ష అభియాన్‌లో భాగంగా జిల్లా, రాష్ట్ర స్థాయి బృందాలు ఆయా పాఠశాలలను పర్యవేక్షిస్తున్నాయి.

-కంగ్టి(నారాయణఖేడ్)



పటాన్‌చెరులోని రామ్ మందిర్ రోడ్డులో ఉన్న పురాతన కట్టడాలు ప్రస్తుతం చెత్త కుండీలుగా మారాయి. చుట్టుపక్కల వారు ఇక్కడ చెత్త వేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించి పురాతన కట్టడాల వద్ద చెత్త వేయకుండా చూడాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

వెలగని దీపాలతో ఇబ్బందులు

- రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై అంధకారం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

రామచంద్రాపురం (పటాన్‌చెరు): పట్టణంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు పదేళ్ల క్రితం నాటి ముఖ్యమంత్రి రోశయ్య లింగంపల్లి చౌరస్తా నుంచి పటాన్‌చెరు నక్కవాగు వరకు ఏర్పాటు చేసిన బటర్‌ఫ్లై లైటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఆయన ప్రారంభించిన కొన్నాళ్లు మాత్రం విద్యుత్ దీపాలు వెలిగాయి. అనంతరం మొరాయించడం మొదలు పెట్టాయి. అధికారులు వాటిని నామమాత్రంగా మరమ్మతులు చేయించి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వాటిపై చర్యలు తీసుకుంటున్న పాపాన పోవడంలేదు. నామమాత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వాటికి శాశ్వత పరిష్కారాన్ని చూపిన పాపాన పోవడంలేదు. గత కొన్ని నెలలుగా అనేక చోట్ల జాతీయ రహదారి విద్యుత్ దీపాలు వెలగడంలేదు.



జాతీయ రహదారిపై లైట్లు

గత కొద్ది రోజులుగా వర్షాలు పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధు లు ఈ రోడ్డుపై నుంచే రాకపోకలు సాగిస్తున్నా లైట్లకు మాత్రం మోక్షం లభించడంలేదు.

ఇబ్బందులు పడుతున్నాం



జాతీయ రహదారిపై అనేక చోట్ల లైట్లు వెలగడంలేదు. రాత్రి వేళల్లో ఎవరైనా రోడ్డు దాటుతుండే కనిపించడంలేదు. ఒక్కోసారి పశువులు కూడా రోడ్లపైనే పడుకుంటున్నాయి. వాటి దగ్గరకు పోయే వరకు కనిపించడంలేదు. దాని వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

–సలీం, రామచంద్రాపురం

సమస్యను పరిష్కరించండి



సుమారు నెల రోజులుగా లింగంపల్లి నుంచి రామచంద్రాపురం వరకు అనేక లైట్లు వెలగడంలేదు. దాని వల్ల రోడ్డుపై నుంచి వెళ్లాలంటే భయమేస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జాతీయ రహదారిపై అన్ని వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలి.

–క్రాంతి, బీహెచ్‌ఈఎల్ కాలనీ

న్యూస్ బాక్స్

కొనసాగుతున్న ఓటరు నమోదు



జిన్నారం(పటాన్‌చెరు):మండల కేంద్రమైన జిన్నారంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆదివారం కూడా చేపట్టారు. వీఆర్‌ఏ వెంకటేశ్ ఆద్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ డిజిటల్ ఓటరు నమోదును చేపట్టారు. గ్రామంలోని అన్ని కాలనీల్లో బూత్‌స్థాయిలో ఓటరు నమోదు నిర్వహిస్తామని వీఆర్‌ఏ వెంకటేశ్ తెలిపారు. అంగన్‌వాడీకార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు

పటాన్‌చెరు: పట్టణంలో నివెంకటేశ్వర కాలనీలోని వినాయక మండపంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బూరుగడ్డ పుష్పనాగేశ్‌యాదవ్ ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక యువ జన సంఘం ప్రతినిధులు ఆమెను సన్మానించి గౌరవించారు. ఆమె మాట్లాడుతూ నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు.

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నర్సింగ్‌యాదవ్



నియామకపత్రం అందుకుంటున్న నర్సింగ్

పటాన్‌చెరు: బీజేపీ నియోజక వర్గ ఇంచార్జిగా కురువల్లి నర్సింగ్ యాదవ్ నియమితులయ్యారు. ఆదివారం ఆయన పటాన్‌చెరులో విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆ పదవిలో నియమించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీని మరింత బలోపేతం చేస్తామన్నారు.

ఆర్థిక సాయం



జిన్నారం(పటాన్‌చెరు):మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన కాశ వెంకటేశ్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. పులిగిల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి చైర్మన్ ప్రకాశ్‌చారి రూ.5వేల నగదును అందించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

అన్ని వర్గాల ప్రజలకు అండగా ప్రభుత్వం

జిన్నారం(పటాన్‌చెరు):అన్నివర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని, అందుకే దేశం ఏ రాష్ట్రంలో లేనటువంటి పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని గుమ్మడిదల సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గుమ్మడిదల మండల నాయీ బ్రాహ్మణుల సమావేశాన్ని నిర్వహించారు. నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు భద్రయ్య ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా వీరేష్‌లతో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘంలోని ప్రజలు ఐకమత్యంగా ఉండి సమస్యలను సాధించుకోవాలని సూచించారు.

కరాటే పోటీల్లో బొల్లారం విద్యార్థుల ప్రతిభ



జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జహీరాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో విజయం సాధించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆదివారం బ్రూస్లీ కుంగ్‌ఫూ దిహాంకాంగ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి కోచ్ సునీల్‌కుమార్ తెలిపారు. జహీరాబాద్‌లో జిల్లా స్థాయి కరాటే బెల్ట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో లసియా, సూరజ్, రోహిత్, రాజేశ్లు ఎల్లో బెల్టును, స్వామి, సాయి, రోహిత్‌లు ఆరెంజ్ బెల్టులను గెలుపొందినట్లు సునీల్‌కుమార్ తెలిపారు. వీరితో పాటు మరో 12మంది వరకు విద్యార్థులు వివిధ రకాల బెల్డులను సొంతం చేసుకున్నారన్నారు. మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు మరిన్ని పోటీల్లో కూడా విజయాన్ని సాధిస్తారని సునీల్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి



జిన్నారం(పటాన్‌చెరు):హరిత హారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను కాపాడేలా అన్ని వర్గాల ప్రజలు చర్యలు తీసుకోవాలని సైన్యం ఫౌండేషన్ అధ్యక్షులు వేణుపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని బొల్లారం లో సైన్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. గ్రామంలోని ఆయా కాలనీల్లో సుమారు 200ల మొక్కలను యువకులు నాటారు. ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు సుమారు వెయ్యి మొక్కలను నాటామన్నారు.



వెండితెర



అర్జున్‌రెడ్డి:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15
వీఐపీ 2:
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
జయ జానకి నాయక:
సంగీత(రామచంద్రాపురం)
ఫిదా:
జ్యోతి 70ఎం.ఎం.
అర్జున్‌రెడ్డి:
జ్యోతి(బొల్లారం)

న్యూస్ బాక్స్

'ఎస్‌ఆర్‌కే'లో యువత చేరిక



పటాన్‌చెరు టౌన్ : మండల పరిధిలోని ఇస్నాపూర్‌లో ఆదివారం పటాన్‌చెరు జెడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్ గౌడ్ యువసేన ఎస్‌ఆర్‌కేలో రుద్రారం గ్రామానికి చెందిన సుమారు వంద మంది యువకలు చేరారు.అనంతరం ఇస్నాపూర్ నుండి రుద్రారం గణేష్ గడ్డ దేవస్థానం వరకు ర్యాలీగా తరలి వెళ్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్‌గౌడ్‌ను సన్మానించారు.

కళాకారుల సమస్యలు పరిష్కరించాలి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న కళాకారులు

జిన్నారం(పటాన్‌చెరు):కళాకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రాన్ని అందించినట్లు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య తెలిపారు. శనివారం గుమ్మడిదల మండలంలోని బొంతపల్లిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదిహేను ఏళ్లుగా తమ సమస్యలను పరిష్కరించే విషయమై పోరాటం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు తమ కళను వాడుకున్నాయి కాని తమకు మాత్రం ఎలాంటి ఉపాధిని చూపలేవని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కళాకారుల పట్ల సానుకూలంగా ఉందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రాన్ని అందించామన్నారు.



బొల్లారంలో భారీ వర్షం

జిన్నారం మండలంలోని బొల్లారంలో ఆదివార మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. రోడ్డుపైనే వర్షం నీరు నిల్వ ఉండిపోయింది. పారిశ్రామికవాడల్లోని పరిశ్రమల నుంచి భారీగా వ్యర్థ జలాలు బయటకు వచ్చాయి.
- జిన్నారం(పటాన్‌చెరు)


భక్తిశ్రద్ధలతో లంబోదరుడికి పూజలు




పటాన్‌చెరుటౌన్: గణేష్‌గడ్డ వినాయకుడికి అలంకరణ చేస్తున్న అర్చకుడు, ఆలయంలో భక్తుల సందోహం




జిన్నారం: సోలకపల్లిలో స్వామివారి సన్నిధిలో శ్రీకాంత్‌రెడ్డి, యువకులు, అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

రామచంద్రాపురం: గణపతి సన్నిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు, పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ తదితరులు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచ్ సోమిరెడ్డి



రామచంద్రాపురంలో..

Zone Guide

వంట గ్యాస్ సమాచారం

పటాన్‌చెరు టౌన్:పటాన్‌చెరు పట్టణంలోని హెచ్‌పీ వంట గ్యాస్‌ను బుక్ చేసుకున్న వారికి ఒక్క రోజులోనే సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు డీలర్ తెలిపారు.ట్రాన్స్‌పోర్టు ద్వారా 24 గంటల సమయం పడుతుందని చెప్పారు.గ్యాస్ బుకింగ్‌కు 9666023456 ను సంప్రదించాలని తెలిపారు.సమస్యలు ఎవైనా ఉంటే 08455-242865 నంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం మాధురి విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి మంగళవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

అస్తవ్యస్తంగా పార్కింగ్



పటాన్‌చెరు టౌన్: పట్టణంలో పార్కింగ్ సమస్యలు ఎక్కువవుతున్నాయి. రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పార్కింగ్ సమస్యను పరిష్కరించడానికి ఎవరూ కృషి చేయడం లేదని పలువురు పేర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

అంశం: బందోబస్తు
ప్రశాంత్
ఎస్ఐ, గుమ్మడిదల



ప్రశ్న : ఉత్సవాలకు ఎలాంటి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు ?
జవాబు : మండలంలో వినాయకు విగ్రహాలను ఏర్పాటు చేసే విషయమై నిర్వాహకులకు తగిన సూచనలు, సలహాలుఇస్తున్నాం.
ప్రశ్న : వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఎలాంటి అనుమతులు తీసుకోవాలి?
జవాబు :మండలాల వారీగా ప్రతి గ్రామానికి సంబంధించిన వినాయకుడి మంటపం వివరాలు తమకు అందించాలని నిర్వాహకుల సూచించాం.
ప్రశ్న : డీజేలకు అనుమతులు ఉన్నాయా ?
జవాబు :డీజేలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదు. డీజేలను వినియోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. కొంత మంది తమకు అనుమతులు ఉన్నాయని తప్పుడు పత్రాలను సృష్టిస్తున్నారు. వీటిని నిర్వాహకులు నమ్మొద్దు.
ప్రశ్న :పజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు ?
జవాబు :పోలీస్‌స్టేషన్ పరిధిలో గ్రామాల సర్పంచ్‌లు, యువకులు, ప్రజాప్రతినిధులకు పీస్ కమిటీని ఏర్పాటు చేసి, ఉత్సవాల నిర్వహణ, పాటించాల్సిన నిబంధనలపై తగిన సూచనలు, సలహాలు చేస్తున్నాం.
ప్రశ్న : వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసే వారికి మీరిచ్చే సందేశం?
జవాబు : శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలి. పదకొండు రోజులకు మించి వినాయకుడి ప్రతిష్ఠ ఉండరాదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా ప్రజలు తమకు కూడా సహకరించాలి. నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.
- జిన్నారం(పటాన్‌చెరు)





సంగారెడ్డి పట్టణంలోని ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ఆ మార్గంలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. సమీపంలో పాఠశాల కూడా ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

అలంకారప్రాయంగా..

- నిరుపయోగంగా షాదీఖానా
- దశాబ్ద కాలంగా ప్రారంభానికి నోచుకోని భవనం
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

హత్నూర(సంగారెడ్డి):మండల కేంద్రంలోని షాదీఖానా భవనం నిరుపయోగంగా ఉంది.అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో రవాణ శాఖ మంత్రి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు దశాబ్దం క్రితం భవన నిర్మాణం కోసం రూ.7.50 లక్షలు మంజూరు చేశారు. కాంట్రాక్టర్ శరవేగంగా భవనాన్ని నిర్మించి వదిలేశారు.భవనం ప్రారంభానికి నోచుకోకుండానే శిథిలావస్థకు చేరిపోయింది. దీంతో సుమారు పన్నెండేళ్లకు పైగా భవనం నిరుపయోగంగానే ఉండిపోయింది. స్థానిక మైనార్టీలకు ఈ భవనం ఏ ఒక్క రోజు కూడా ఉపయోగపడలేదు. ఎంతోఆర్భాటంగా అధికారులు, అప్పటి గ్రంథాలయ సంస్థ చైర్మన్, ప్రస్తుత నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శరవేగంగా షాదీఖానా భవన నిర్మాణం పనులు పూర్తి చేయించారు. రాజకీయ నాయకుల మనస్పర్థల వల్ల భవన ప్రారంభోత్సవానికి గ్రహణం పట్టింది. ఈద్గా సమీపంలో ఈ భవనం నిర్మించడంతోనే స్థానిక మైనార్టీలు కూడా ఆసక్తి చూపకపోవడంతో భవనం కిటికీలు, తలుపులు అపహరణకు గురయ్యాయి. ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రత్యేకమైన చొరవ తీసుకొని శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి పెద్ద ఎత్తున షాదీఖానాతో పాటు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయించాలని మైనార్టీలు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన షాదీఖానా భవనం

కొత్త భవనం నిర్మించాలి



శిథిలావస్థకు చేరిన షాదీఖానాను పూర్తిగా తొలగించి పెద్ద భవనాన్ని నూతనంగా నిర్మించాలి. ఈ విషయం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

– షారుల్లా, మసీద్ కమిటీ నాయకుడు

'గురుకులం' ఏర్పాటు చేయాలి



దశాబ్దం క్రితం నిర్మించిన షాదీఖానా తొలగించాలి. కొత్తగా గురుకుల పాఠశాలతో పాటు షాదీఖానా ఏర్పాటు చేయాలి.

– రఫిక్ హుసెన్స్, స్థానికుడు

సీఎం దృష్టికి తీసుకెళ్లాలి



ప్రస్తుత షాదీఖానా భవనం విషయం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలి. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చొరవ చూపితే కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉంది.

– వజీద్, మైనార్టీ నాయకుడు

న్యూస్ బాక్స్

పాత పెన్షన్ విధానమే మేలు

సంగారెడ్డి రూరల్ :ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 2004, సెప్టెంబర్ 1 నుంచి అమలు చేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని టీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, నర్సింలు డిమాండ్ చేశారు. కంది మండల శాఖ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగులందరికి నష్టం కలగనుందన్నారు. ప్రైవేట్ ఉద్యోగుల మాదిరిగా పీఎఫ్ పేరుతో మినహాయించిన నిధులను పెట్టుబడిగా పెట్టి వచ్చే వడ్డీని పెన్షన్‌గా ఇస్తామనడం శోచనీయమన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షనర్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు మద్దతుగా సీపీఎస్ విధానం రద్దు పర్చేవరకు వచ్చే నెల ఒకటి నుంచి టీజేఏసీ ఆదేశాల మేరకు టీఆర్‌టీయూ మండల శాఖ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. సమావేశంలో సంఘం కార్యవర్గ సభ్యులు మదన్‌మోహన్‌రావు, స్వర్ణలత, బలరాం, సుహాస్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

సంగారెడ్డి రూరల్:బీఎస్‌ఎన్‌ఎల్‌లో పని చేస్తున్న క్యాజువల్, కాంట్రాక్టు వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని బీఎస్‌ఎన్‌ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డి.నందకిశోర్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కెమిస్ట్‌భవన్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పని గంటల ప్రకారం కాకుండ అదనపు గంటలు పని చేయిస్తూ చట్టబద్ధమైన ఈపీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంలేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

తండాలను పంచాయతీలుగా మార్చాలి

కొండాపూర్(సంగారెడ్డి): టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన విధంగా ప్రతి తండాను గ్రామ పంచాయతీగా మార్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని మాచేపల్లి తండాల్లో ఆదివారం బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతీ గిరిజనుడికి అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.గతంలో తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత మాజీ ప్రధాని వాజ్‌పేయిదేనన్నారు. అసమర్థ టీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడి 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు శ్రమించాలన్నారు. బూత్‌కమిటీ అధ్యక్షుడు శివాజీ, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు నెహ్రూ, ప్రధాన కార్యదర్శి నరేష్‌లున్నారు.




సమావేశంలో పాల్గొన్న నాయకులు

గణనాథులకు ప్రత్యేక పూజలు

హత్నూర(సంగారెడ్డి):మండలంలోని పలు గ్రామాల్లో భారీ గణనాథులను ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పల్పనూర్‌లో చిన్నారులు 12 ఫీట్ల వినాయకుడిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. దౌల్తాబాద్, హత్నూరలో కూడా ఆలయాలను తలపించేలా సెట్టింగ్‌లను ఏర్పాటు చేశారు.





వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి) 11.15, 2.15, 6.15, 9.15

గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం 11.00,2.00,6.00,9.00

లై: సితార

జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం. (సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

భక్తిశ్రద్ధలతో పూజలు



శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

సదాశివపేట: పట్టణంలోని శ్రీ చెన్నబసవేశ్వర మందిరం శ్రావణమాస ముగింపు కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి ముగించారు. ఈ సందర్భంగా సామూహిక అభిషేకాలు, పట్టణ పురవీధుల గుండా మహిళలు కళశాల ఊరేగింపు , రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉల్లిగడ్డ నాగరాజు, శివకుమార్, శాంత్‌కుమార్, కూర నాగరాజు, పాండురంగారెడ్డి, కమిటీ అధ్యక్షుడు జీర్లపల్లి వెంకటేశం, కందిమల్లేశం, గోనే శ్రీనివాస్, మల్లికార్జున, అశోక్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన పత్తిపంట



సంగారెడ్డి రూరల్:మండల పరిధిలోని చెర్యాల్ శివారులో కోమటి చెరువు ఫీడర్ చానెల్‌కు గండిపడి ఆయకట్టు కింద సాగు చేస్తున్న పత్తిపంట కొట్టుకుపోయింది. రెండు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షానికి అక్కడకక్కడ చెరువులు, కుంటల్లో కొంత మేర నీరు వచ్చింది. కోమటిచెరువు ఫీడర్ చానెల్ నీటి ధాటికి గండి పడింది. దీంతో దిగువన ఉన్న పంట పొలాల్లో సాగు చేస్తున్న పంటలు కొట్టుకుపోయాయి. వేలాది రూపాయాలు పెట్టుబడి పెట్టి తనకు గల ఆరు ఎకరాల్లో వేసిన పత్తి పంట నీటి పాలైందని చెర్యాలకి చెందిన రైతు అమృత ఆవేదన వ్యక్తం చేశారు.



దప్పిక తీరేలా..

సంగారెడ్డి మండలంలోని చెర్లగూడెం శివారులో పశువుల నీటి తొట్టి వద్ద నీరు తాగేందుకు వచ్చిన గొర్రెలు క్రమపద్ధతిలో ఒకదాని తర్వాత మరొకటి నీరు తాగుతున్న దృశ్యాన్ని 'సాక్షి' తన కెమెరాలో బంధించింది.

-సంగారెడ్డి రూరల్

సీపీఐ నాయకుల నిరసన

సదాశివపేట: అధికారులు ప్రజాప్రతినిధులు మారుతున్న సిద్ధాపూర్ కాలనీ బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టడం లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.తాజొద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. కమలాబాయి వెంచర్ సమీపంలోని బీటీ రోడ్డుపై ఆదివారం సీపీఐ నాయకులు, సిద్ధాపూర్ కాలనీవాసులు దుస్తులు ఉతికి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ రోడ్డుపై పడిన పెద్దపెద్ద గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామన్నారు ప్రతి ఏటా ఏదోక రకంగా నిరసన తెలియజేస్తున్నా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సిద్ధాపూర్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ సిద్ధాపూర్ కాలనీ అధ్యక్షుడు రఫియోద్దీన్, నాయకులు హుస్సెన్, రవి, డాక్టర్ అంజయ్య, అశోక్, రాములు, అఫ్జల్, పాష, సాధిక్ అలీ కాలనీ వాసులు పాల్గొన్నారు,



దుస్తులు ఉతుకుతూ నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సంగారెడ్డి రూరల్:రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి తెలిపారు. సంగారెడ్డిలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని కులబ్‌గూర్ శివారులో రూ.75 లక్షలతో పశువుల మార్కెట్ యార్డు నిర్మాణం పనులు పూర్తి అయ్యాయన్నారు. ఇప్పటి వరకు ఓ ప్రైవేట్ స్థలంలో పశువుల సంత నిర్వహిస్తుండటం వల్ల రైతులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడేవారన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలోపెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మంత్రి హరీశ్‌రావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారన్నారు. వెంటనే మంత్రి రూ.65 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. రూ.12 లక్షలతో సంతకు వచ్చే రైతుల విశ్రాంతి కోసం కొత్తగా రెండు షెడ్లు, రూ.21.50 లక్షలతోసంత చుట్టు కంపౌడ్‌వాల్ నిర్మాణం, రూ.8.50 లక్షలతో బోర్‌వెల్ ఏర్పాటు, నీటి సదుపాయం కోసం మినీ వాటర్ ట్యాంకులను నిర్మించినట్లు వివరించారు. రూ.10లక్షలతో పశువులను వాహనాల్లో ఎక్కించేందుకు రెండు దిమ్మెలు, విద్యుత్ సరఫరా పనులు, రూ.3.50 లక్షలతో గుంతలుగా ఉన్న స్థలాన్ని చదును చేయడం, రూ.12 లక్షలతో సంగారెడ్డి–జోగిపేట రోడ్డు నుంచి సంత వరకు ఫార్మేషన్ రోడ్డు ఏర్పాటు చేశారని వివరించారు. ఈ మార్కెట్ యార్డును సోమవారం ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్ గౌడ్, సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, గ్రంథాలయసంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబాన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, అశోక్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు , నాయకులున్నారు.

నిమజ్జనానికి సహకరించాలి

సదాశివపేట(సంగారెడ్డి): శాంతియుత నిమజ్జనోత్సవానికి ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు కోరారు, ఆదివారం పట్టణంలోని శ్రీ రామమందిరంలో వినాయక నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాండప్ప ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహాలకు లక్కీడ్రా ద్వారా నంబర్లు కేటాయించారు, పట్టణ పరిధిలోని పలు మందిరాల్లో ప్రతిష్ఠించిన వినాయకులకు 1 నుంచి 10 వరకు లక్కీడ్రా లేకుండా వరుస నంబర్లు కేటాయించారు.11 నుంచి 95 విగ్రహాలకు లక్కీడ్రా ద్వారా నంబర్లు కేటాయించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం తదితరులున్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం

సదాశివపేట: పీఆర్‌టీయు మండల అధ్యక్షుడుగా డి. ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పి, మధుసూదన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో పీఆర్‌టీయూ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా బి.విరాట్‌స్వరూప్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎం, సుమలత, కార్యదర్శిగా సీహెచ్, సాయిబాబా, మహిళా కార్యదర్శిగా బి. జయంతి, ఉపాధ్యక్షులుగా బీఎస్ నారాయణరావు, కాంప్లెక్స్ కార్యదర్శులుగా రమేష్‌కుమార్, రాజు, విజయరావ్, అక్బలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి నర్సింలు, నాయకులున్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి



అభినందిస్తున్న జయప్రకాష్‌రెడ్డి

సదాశివపేట: యువకులందరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు, ఆదివారం పట్టణంలోని హస్త ఫంక్షన్ హాలులో హెల్పింగ్ హ్యాండ్ ఫర్ నీడ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసెమియా వ్యాధి బాధితుల గురించి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తలస్సెమియా చాల ప్రాణాంతకమైన వ్యాధియని ఆయన తెలిపారు.ఈ వ్యాధి సోకిన వారికి 21 రోజులకు ఒకసారి తప్పని సరిగా రక్తం మార్చాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: హార్టికల్చర్



సతీష్
విస్తరణాధికారి

ప్రశ్న: బిందు సేద్యం ద్వారా రైతులకు ఇచ్చే రాయితీ ఎంత?

జవాబు: మైక్రో ఇరిగేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 5హెక్టార్ల వరకు వంద శాతం, బీసీ సన్నకారు రైతులకు 90శాతం, ఇతరులకు 80శాతం రాయితీలు ఇస్తాం.

ప్రశ్న: బిందు సేద్యం కోసం రైతులు ఎక్కడ ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

జవాబు:రెతులు ఆన్‌లైన్‌లో పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాతో దరఖాస్తు చేసుకోవాలి.

ప్రశ్న: స్ప్రింక్లర్లను ఎంత రాయితీపై రైతులకు పంపిణీ చేస్తారు?

జవాబు:స్ప్రింక్లర్లను అన్ని కేటగిరి రైతులకు 75శాతం రాయితీపై పంపిణీ చేస్తాం

ప్రశ్న: తీగజాతి కూరగాయలు సాగు చేసేందుకు రైతులకు ఇచ్చే రాయితీ ఎంత?

జవాబు: తీగజాతి కూరగాయలను సాగుచేసుకోవడానికి పందిరి ఏర్పాటు కోసం 50రాయితీతో ప్రతి ఎకరాకు రూ.లక్ష ఇస్తాం.

ప్రశ్న: తోటల సాగు కోసం రైతులకు ఇచ్చే సహాయం ఎంత?

జవాబు: నిమ్మ, జామ, దానిమ్మ తదితర పండ్ల తోటలను సాగు చేసిన రైతులకు మొక్కకు రూ.15 చొప్పున మూడేళ్ల వరకు ఇస్తాం.

ప్రశ్న: ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహనా కల్పిస్తున్నారా?

జవాబు:ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహనా కల్పిస్తున్నాం

–సదాశివపేట రూరల్(సంగారెడ్డి)